

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 21, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు




అజ్ఞాతంలోకి వెళ్లిన " క్రీ" లేడి.

ఓ ప్రైవేట్ కళాశాలకు లేడీ డాన్ శరగోపం.!
విద్యార్థుల తల్లిదండ్రులు కట్టిన ఫీజుల గోల్ మాల్.
ఫీజుల రూపంలో కోట్ల రూపాయలు వ్యక్తిగత ఖాతాలోకి మళ్లింపు
హాల్ టికెట్లు అందక విద్యార్థుల గందరగోళం, తల్లిదండ్రుల ఆందోళన.

# ఆమె దగ్గర క్లియర్.. లెక్కల్లో మాత్రం నాట్ క్లియర్.!

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త : ఇంటర్ పరీక్షలు దగ్గర పడుతుంటే పరీక్షలు రాయడానికి సన్నద్ధమవుతున్న విద్యార్థులు, వారికి ఎలాంటి మానసిక ఒత్తిడి లేకుండా చూసుకుంటున్న తల్లిదండ్రులు ఖమ్మం లోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఫీజుల గోల్ మాల్ వ్యవహారంలో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజులు మొత్తం కట్టినా.. ఇంకా మీరు ఫీజులు డ్యూ ఉన్నారంటూ కళాశాల యాజమాన్యం చెబుతుండడంతో విద్యార్థులు ఇప్పుడు తమకు హాల్ టికెట్లు ఇస్తారో...? ఇవ్వరో..? అని తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

2లో



# తహశీల్దార్ కుసంస్కారం

ఇల్లందు తహశీల్దార్ స్థానిక ప్రభాతవార్త రిపోర్టర్ మీద సబ్‌ట్రెజరీ కార్యాలయంలో శుక్రవారం సభ్యత మరచి, తన స్థాయిని వదిలేసి సాగించిన దాష్టీకం బాధాకరం. ఇదేరోజున ప్రచురితమైన ఒక వార్తా కథనం ఆయనను ఇలా రెచ్చిపో యేలా చేసింది. స్వయంగా ఆయనే దీన్ని తన మాటల్లో బహిర్గతం చేశారు. ఎస్‌టిఓ కార్యాలయంలో ఎదురు పడ్డ రిపోర్టర్ ని చూడగానే ఆయన సహనం కోల్పోయారు. అక్షరాల్లో చెప్పకూడని బూతులతో విరుచు కుపడ్డారు. నువ్వు నన్నేమీ చేయలేవనీ., నీ సంగతి తేలుస్తానంటూ తానొక మండల మెజిస్ట్రేట్‌ననే స్పృహని కోల్పోవడం ఆశ్చర్యాన్ని కలిగించింది.

ప్రభాతవార్త ప్రతినిధి/భద్రాద్రికొత్తగూడెం

2లో

వార్త విలేకరిపై బండబూతులతో దాష్టీకం.. ఇల్లందు ఎస్‌టిఓలో సభ్యతమరచి చిందులు
తనకు సంబంధం లేని అంశంపై అనవసర రాద్ధాంతం.. కాండక్ట్‌రూల్స్‌కి ఈ చర్య విరుద్ధం



లీజు అనుమతులలో మొత్తం గలీజు..

# మైనింగ్.. మాయాజాలం..

- రెవెన్యూ, మైనింగ్ మధ్య దోబూచులాట
- ఒక లీజు ముగియకముందే.. మరో లీజు
- అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు
- అనుమతుల పేరిట దళారుల దందా..
- స్టోన్ క్రషర్‌కు తరలుతున్న సహజ సంపద
- ప్రభుత్వ ఆదాయానికి భారీగండి..
- తహసీల్దార్ వద్ద ఒక డేటా..
- మైనింగ్ అధికారుల వద్ద మరో డాటా..
- పొంతనలేకుండా అనుమతి పత్రాలు
- ఏం రాసుకుంటారో...రాసుకోండంటున్న మైనింగ్ ఏడీ

కూసుమంచి, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త) : కూసుమంచి మండలంలో ప్రభుత్వా భూములకు రక్షణగా నిలవాల్సిన అధికారులు అలసత్వం వహించడంతో దళారులు, లాభార్జనే ధ్యేయంగా కంపెనీలు పెట్టుకున్న పెట్టుబడిదారుల ఆగడాలు పెచ్చుమీరుతున్నాయి. కూసుమంచి కేంద్రంగా నడుస్తున్న స్టోన్ క్రషర్ యాజమాన్యానికి మండలపరిధిలోని జుజ్జులరావుపేట గ్రామంలోని 219 సర్వేనంబర్ లోని సుమారు 4 హెక్టార్లు అనుమతులు పొంది, సదరు యాజమాన్యం అధికారులను బురిడీ కొట్టించి ఇష్టారాజ్యంగా గుట్టంతా తరలిస్తున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.

2లో

# కాలేజీ బిల్డింగ్ పై నుంచి దూకి ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

2లో

# ఆమె దగ్గర క్లియర్..
# లెక్కల్లో మాత్రం నాట్ క్లియర్.!

ఓ ప్రైవేట్ కళాశాలకు లేడీ డాన్ శఠగోపం.!


విద్యార్థుల తల్లిదండ్రులు కట్టిన ఫీజుల గోల్ మాల్.

ఫీజుల రూపంలో కోట్ల రూపాయలు వ్యక్తిగత ఖాతాలోకి మళ్లింపు.

అజ్ఞాతంలోకి వెళ్లిన " కీ" లేడి.

హాల్ టికెట్లు అందక విద్యార్థుల గందరగోళం, తల్లిదండ్రుల ఆందోళన.

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త : ఇంటర్ పరీక్షలు దగ్గర పడుతుంటే పరీక్షలు రాయడానికి సన్నద్ధమవుతున్న విద్యార్థులు, వారికి ఎలాంటి మానసిక ఒత్తిడి లేకుండా చూసుకుంటున్న తల్లిదండ్రులు ఖమ్మం లోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఫీజుల గోల్ మాల్ వ్యవహారంలో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజులు మొత్తం కట్టినా.. ఇంకా మీరు ఫీజులు డ్యూ ఉన్నారంటూ కళాశాల యాజమాన్యం చెబుతుండడంతో విద్యార్థులు ఇప్పుడు తమకు హాల్ టికెట్లు ఇస్తారో...? ఇవ్వరో..? అని తీవ్ర ఆందోళన చెందుతున్నారు.**



ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్డు ప్రాంతంలో నడుస్తున్న ఓ ఇంటర్ కళాశాలలో ఆ కళాశాల ఫీజుల విభాగంలో పనిచేస్తున్న ఓ మహిళ సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఫీజులు సేకరించి కళాశాల యాజమాన్యానికి లెక్కలు చూపకపోవడం, విద్యార్థుల తల్లిదండ్రులకు మాత్రం ఫీజులు చెల్లించిన రసీదులు ఇవ్వకుండా తెల్ల కాగితాలపై రిసీవుడ్ అని రాసి ఇవ్వడం, తల్లిదండ్రులు పూర్తి ఫీజులు చెల్లించినా ప్రస్తుతం విద్యార్థులకు హాల్ టికెట్లు ఇచ్చే సమయంలో ఇంకా ఫీజులు బకాయి ఉన్నారని, అవి చెల్లిస్తేనే హాల్ టికెట్లు ఇస్తామని చెప్పడంతో శుక్రవారం కళాశాల వద్ద విద్యార్థులు వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఫీజులు కట్టిన రసీదులు తెస్తేనే విద్యార్థులకు హాల్ టికెట్లు ఇస్తామని యాజమాన్యం, పూర్తి ఫీజులు చెల్లించినా ఇంకా తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాల ఆవరణలో ఆందోళనకు దిగారు. ఈ వ్యవహారంలో ఆమెతోపాటు ఓ కంప్యూటర్ ఆపరేటర్ హస్తముందని వీరిద్దరూ గత కొన్ని రోజులుగా కళాశాలకు రాకుండా అజ్ఞాతంలో ఉన్నట్లు కొందరు సిబ్బంది చర్చించుకోవడం గమనార్హం. పరీక్షల సమయంలో తమ పిల్లలను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు.

### భారీగా టోకరా..!

ప్రైవేట్ కళాశాలలో విద్యార్థుల ఫీజుల కన్సెషన్ , వసూళ్ల విభాగంలో పనిచేస్తున్న ఓ మహిళ ఉద్యోగి కళాశాల యాజమాన్యానికి భారీ టోకరా పెట్టిన విషయం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. చాలాకాలంగా కళాశాల యాజమాన్యానికి సన్నిహితంగా మెలిగిన ఆమె కళాశాలలోని అన్ని విభాగాలను తన అదుపులో ఉంచుకుందని తెలుస్తోంది. విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజుల కన్సెషన్ విషయంలో యాజమాన్యం దగ్గర కూడా వెళ్లకుండా అంతా తానే అయి నడిపించిందని, తాను చెప్పిందే వేదంలా గత కొంతకాలంగా ఆ కళాశాలలో ఆమె హవా కొనసాగినట్లు తెలుస్తోంది. మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫీజులు మాట్లాడేందుకు వచ్చిన విద్యార్థు ల తల్లిదండ్రులకు రెండవ సంవత్సరం ఫీజు కూడా ఇప్పుడే చెల్లిస్తే డిస్కౌంట్ వస్తుందని, లేదంటే రెండవ సంవత్సరంలో పెరిగిన ఫీజు చెల్లించాలంటూ చాలామంది విద్యార్థులు తల్లిదండ్రుల దగ్గర రెండు సంవ త్సరాలకు సంబంధించిన పూర్తి ఫీజులను ముందే రాబడినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా విద్యార్థుల తల్లిదండ్రులతో వ్యక్తిగత పరిచయాలు ఏర్పరచు కొని, వారి వద్ద నుండి లక్షల్లో అప్పులు తీసుకున్నట్లు కూడా విశ్వ సనీయంగా తెలిసింది.

### ట్రేడ్ మార్కెట్, క్రిప్టో కరెన్సీ లో పెట్టుబడులు?

గత కొంతకాలంగా ఫీజుల రూపంలో విద్యార్థుల తల్లిదం డ్రుల నుంచి కోట్ల రూపాయల మేర వసూళ్లకు పాల్పడిన ఈ "కీ" లేడి ట్రేడ్ మార్కెట్, క్రిప్టో కరెన్సీ, ఆన్లైన్ బెట్టింగులో నగదు పెట్టినట్లు ఆమెకు సన్నిహితంగా ఉన్న కొందరు సిబ్బంది, పరిచయస్తులు అనుమానాలు వెలుబుచ్చు తున్నారు. కళాశాలలో ఇంత జరుగుతున్నా సంబంధిత యాజమాన్యం మాత్రం అసలేం జరగనట్లే వ్యవహారం నడుపుతున్నడం కొసమెరుపు.

# మైనింగ్.. మాయాజాలం..

లీజు అనుమతులలో మొత్తం గలీజు..

రెవెన్యూ, మైనింగ్ మధ్య దోబూచులాట

ఒక లీజు ముగియకముందే.. మరో లీజు

అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు

అనుమతుల పేరిట దళారుల దందా..

స్టోన్ క్రషర్ కు తరలుతున్న సహజ సంపద

ప్రభుత్వ ఆదాయానికి భారీగండి..

తహసీల్దార్ వద్ద ఒక డేటా.. మైనింగ్ అధికారుల వద్ద మరో డాటా..

పొంతనలేకుండా అనుమతి పత్రాలు

ఏం రాసుకుంటారో...రాసుకోండంటున్న మైనింగ్ ఏడీ

**కూసుమంచి, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త) :** కూసుమంచి మండలంలో ప్రభుత్వా భూములకు రక్షణగా నిలవాల్సిన అధికారులు అలసత్వం వహించడంతో దళారులు, లాభార్జనే ధ్యేయంగా కంపెనీలు పెట్టుకున్న పెట్టుబడిదారుల ఆగడాలు పెచ్చుమీరుతున్నాయి. కూసుమంచి కేంద్రంగా నడుస్తున్న స్టోన్ క్రషర్ యాజమాన్యానికి మండలపరిధిలోని జుజ్జులరావుపేట గ్రామంలోని 219 సర్వేనంబర్ లోని సుమారు 4 హెక్టార్లు అనుమతులు పొంది, సదరు యాజమాన్యం అధికారులను బురిడీ కొట్టించి ఇష్టారాజ్యంగా గుట్టంతా తరలిస్తున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం నుంచి అనుమతులు పొంది ఆ అనుమతులు ముగియకముందే మరికొంత భాగానికి అనుమతులకు దరఖాస్తు చేసుకుని, మొదట తీసుకున్న అనుమతులకు మించి తవ్వకాలు జరిపి, అధికారుల దృష్టిలో అనుమతులకు దరఖాస్తు చేసుకున్నాం కావున పాత లీజు ప్రకారం గతంలో తీసుకున్న ప్రాంతంలోనే తవ్వకాలు జరుపుతున్నాం అని నమ్మబలికిస్తూ గుట్టంతా గుల్లచేస్తున్నారు. అధికారుల మధ్య సమన్వయ లోపం..మైనింగ్, రెవెన్యూ అధికారుల మధ్య సమన్వయం లోపించడంతోనే దళారుల దందా యథేచ్ఛగా కొనసాగుతుందనేది అధికారుల వద్దనున్న అనుమతుల పత్రాలే సజీవసాక్షంగా నిలుస్తున్నాయి. మైనింగ్ అధికారులు సంబంధిత స్టోన్ క్రషర్ కు సంబంధించి ప్రభుత్వ భూమి లీజు ఎంతఇచ్చారని సమాచారం కోరగా వారు ఇచ్చిన సమాచారంతీసుకుని రెవెన్యూ అధికారుల వద్ద ఉన్న సమాచారం తో సరిపోలిస్తే అసలు సంబంధంలేకుండా ఉండడంతో అధికారులు ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం కోసం ఎంత చిత్తశుద్ధితో పనిచేస్తున్నారో అర్థం అవుతుంది. ఇదేమంటే లీజు అనుమతులు ఉన్నాయంటున్నారే తప్ప...ఆ లీజు ఎన్ని సంవత్సరాలు, ఎంత వైశాల్యం, ఎంత లోతు సహజ సంపదను తవ్వాలనే వివరాలు తెలపకపోవడం వెనుక కారణం అంతుచిక్కని రహస్యంగా మారింది..అనుమతులు ఇచ్చింది గోరంతే...కూసుమంచి రెవెన్యూ పరిధిలోని సర్వేనంబర్ 581 లో 1హెక్టారు (రెండున్నర ఎకరాలు) 581/ఈ2, 581/వీయూ/2 లలో 1.640హెక్టార్లు, మల్లాయిగూడెం గ్రామ పరిధిలోని సర్వేనంబర్ 219లో 1 హెక్టారు, జుజ్జులరావుపేట గ్రామంలోని 219 సర్వే నంబర్లో 2 హెక్టార్లు ఇప్పటివరకు అధికారికంగా అధికారులు ఇచ్చిన లీజుఅనుమతులు. ప్రస్తుతం 219 సర్వేనంబర్ లో ప్రభుత్వ భూమి 70.30ఎకారలు ఉండగా, అందులో కొంతభూమి గ్రామానికి చెందిన రైతులకు ప్రభుత్వం పట్టాలు అందించింది. మిగతా భూమి మొత్తం గుట్టప్రాంతం. ఇప్పటివరకు ఇచ్చిన 581 సర్వేనంబర్లో లీజు ఈ సంవత్సరం జూన్ 27తో ముగియనుంది. అసలు 219 సర్వే నంబర్ లో ఇచ్చిన లీజు అనుమతులకు, తవ్వకాలు జరిపిన ప్రాంత వైశాల్యానికి పొంతనే లేదు.ఏం రాసుకుంటారో రాసుకోండి.. మైనింగ్ ఏడీ, ఆర్ సాయినాథ్కూసుమంచి మండలంలోని ప్రభుత్వ భూములకు సంబంధించిన లీజు, తనిఖీలకు సంబంధించి సంబంధిత మైనింగ్ జిల్లా సహాయ సంచాలకులు ఆర్ సాయినాథ్ ను జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మైనింగ్ ఆఫీసులో కలిసి వివరణ కోరగా నేను చాలా బిజీగా ఉన్నాను, సాయంత్రం అయినా నాకు తీరిక లేదు, ఉండదు. మీరు నా కార్యాలయంలో ఉంటే నాకు చిరాకు పుడుతుంది. బయటకు వెళ్లండి. మీకు ఏం కావాలో చెప్పండి అని అనగా స్టోన్ క్రషర్ కర్మాగారానికి ఇచ్చిన లీజు అనుమతులు తెలపమనగా సిబ్బందితో ఇప్పించిన వివరాలు తీసుకుని కూసుమంచి తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి పోల్చి చూడగా అసలు పొంతనే లేకుండా ఉండడంతో తహసీల్దార్, ఇతర అధికారులు తలలు పట్టుకున్నారు.

# తహశీల్దార్ కుసంస్కారం

వార్త విలేకరిపై బండబూతులతో దాష్టీకం

ఇల్లందు ఎస్‌టిఓలో సభ్యతమరచి చిందులు

తనకు సంబంధం లేని అంశంపై అనవసర రాద్ధాంతం

కాండక్ట్‌రూల్స్‌కి ఈ చర్య విరుద్ధం

ప్రభాతవార్త ప్రతినిధి/భద్రాద్రికొత్తగూడెం : ఇల్లందు తహశీల్దార్ స్థానిక ప్రభాతవార్త రిపోర్టర్‌మీద సబ్‌ట్రెజరీ కార్యాలయంలో శుక్రవారం సభ్యత మరచి, తన స్థాయిని వదిలేసి సాగించిన దాష్టీకం బాధాకరం. ఇదేరోజున ప్రచురితమైన ఒక వార్తాకథనం ఆయనను ఇలా రెచ్చిపోయేలా చేసింది. స్వయంగా ఆయనే దీన్ని తనమాటల్లో బహిర్గతం చేశారు. ఎస్‌టిఓ కార్యాలయంలో ఎదురు పడ్డ రిపోర్టర్ ని చూడగానే ఆయన సహనం కోల్పోయారు. అక్షరాల్లో చెప్పకూడని బూతులతో విరుచుకుపడ్డారు. నువ్వు నన్నేమీ చేయలేవనీ.,నీ సంగతి తేలుస్తానంటూ తానొక మండల మెజిస్ట్రేట్‌ననే స్పృహని కోల్పోవడం ఆశ్చర్యాన్ని కలిగించింది. నిజానికి ఆయనపై పత్రికలో "ఏదేని కూడని" అంశాలు దొర్లిఉంటే.,వారి మనోభావాలు దెబ్బతినేలా వార్త ఉండి ఉంటే.,అందుకు తహశీల్దార్ ఆగ్రహించడంలో తప్పు ఉండదు. ఒకవేళ అలా జరిగినా., ఇలా పబ్లిక్‌లో స్థాయిని వదిలేసి బండబూతులు మాట్లాడరాదు. ప్రెస్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా కు ఫిర్యాదు చేయవచ్చు లేదా మరో పద్ధతిలో లీగల్‌గా ప్రొసీడ్ కావచ్చు. ఇదంతా కాకుండా నేరుగా సభ్యత లేకుండా నోటికొచ్చిన పరిభాషలో ధూషించడమంటే తనని తాను తగ్గించుకోవడమే అవుతుందని చెప్పడానికి మామనసు అంగీకరించడంలేదు. ఈసందర్భంగా మేము కీలక అంశాన్ని చెప్పాలి. శుక్రవారం నాటి వార్తలో ఎక్కడా ఆ తహశీల్దార్‌ని ఉద్దేశించిన ప్రస్తావనలు లేవు. అసలాయనకు సంబంధమే లేదు. ఉంటే చట్టపరిధిలో చర్యలు తీసుకుంటే మేం అందుకు సిద్ధంగా ఉన్నాం. కానీ ఈ వార్తని తనకి తానుగా ఆపాదించుకుని ఇందులోని అంశాలన్నీ తనవేననే అనవసర భావనతో ఇలా రెచ్చిపోవడంతో "బూడిదగుమ్మడి కాయల దొంగ" సామెత గుర్తురాకుండా ఉంటుందా.

### కాండక్ట్‌రూల్స్‌కి విరుద్ధం

తెలంగాణా సివిల్ సర్వీస్ సర్వీసెస్(కాండక్ట్) రూల్స్ 1964 (ఎడాప్టెడ్ ఫ్రమ్ ఎపిసిఎస్ రూల్స్) కి ఈ తాజా తహశీల్దార్ చర్య విరుద్ధం. ప్రభుత్వ ఉద్యోగులు ప్రత్యేకించి గెజిటెడ్ ఉద్యోగుల విషయంలో "డెకొరమ్" మైంటెయిన్ చేయాలని అందులో నిర్దేశించారు. పబ్లిక్‌లో అసభ్యకర ధూషణలు చేస్తే ఐపిసి సెక్షన్ 294 (ప్రస్తుత బిఎన్ఎస్) అలానే ఐపిసి సెక్షన్ 504 కింద ఫిర్యాదు చేసే అవకాశాన్ని అందులో సమకూర్చారు.

# కాలేజీ బిల్డింగ్ పై నుంచి దూకి ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

**బోనకల్, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల సాంఘిక సంక్షేమ వసతి గృహంలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్న పి సమీరా అనే విద్యార్థిని శుక్రవారం కాలేజీ భవనంపై 2వ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.కళాశాలలో ఫిజిక్స్ బోధిస్తున్న ఉపాధ్యాయురాలు ఫిజిక్స్ సబ్జెక్టులో సమీరాకు మార్కులు తక్కువ రావడంతో మందలించటంతో తీవ్ర మనస్థాపానికి గురై భవనంపై పైనుంచి దూకినట్లు తెలిసింది,తీవ్రంగా గాయపడిన బాలికను వెంటనే ఆసుపత్రికి తరలించగా,ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.విషయం తెలుసుకున్న స్థానిక తహసీల్దార్ ఆర్ రమాదేవి,మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డానికి గల కారణాలు విద్యార్థులను,ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుని నివేదికను ఉన్నతాధికారులకు పంపించారు. కళాశాల ప్రిన్సిపాల్ వివరణ: ఇదే విషయమై :కళాశాల ప్రిన్సిపాల్ ను వివరణ కోరగా విద్యార్థులందరూ కళాశాలలో క్లాసులు జరుగుతున్న సమయంలో సుమారు 11 గంటల సమయంలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్న సమీరా కాలేజీ భవనం పైనుంచి దూకిందన్నారు,ఫిజిక్స్ సబ్జెక్టులో మార్కులు తక్కువ వచ్చాయని మనస్థాపం తోనే ఆమె భవనం పైనుంచి దూకినట్లు తెలిపారు.వెంటనే సమీరాను ఆసుపత్రికి తరలించి తల్లిదండ్రులకు సమాచారం అందించమన్నారు.ప్రస్తుతం సమీరాకు మోకాలు దగ్గర ప్యాచర్. వెన్నుపూసకు గాయం కావడంతో ప్రభుత్వ ఆస్పటల్ నుండి ప్రైవేటు హాస్పటల్ కు తరలించారు.



# అటవీ భూమి హద్దుల లో ఫెన్సింగ్ ఏర్పాటు

## 75ఎకరాల గుట్ట భూమికి సంరక్షణ

## డీఎఫ్ఓ సిద్ధార్థ విక్రం సింగ్

**కారేపల్లి: ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**

సింగరేణి మండల పరిధిలోని అటవీ ప్రాంతాల సంరక్షణకు మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డీఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్ సిబ్బందికి సూచించారు. మండల పరిధిలోని గుట్ట కింద గుంపు గ్రామపంచాయతీ సమీపంలో ఉన్న ఫారెస్ట్ భూమి ప్రాంతాన్ని సందర్శించారు. ప్రభుత్వం అటవీశాఖ అందజేసిన 75 ఎకరాల విస్తీర్ణంతో ఉన్న ఫారెస్ట్ గుట్ట భూభాగానికి సరిహద్దులు గుర్తించి,త్వరలోనే కంచె ఏర్పాటు పనులు ప్రారంభించాలని తెలిపారు. అటవీ భూమిని పరిరక్షి ంచే క్రమంలో ప్రత్యేక రహదారిని ఏర్పాటు చేసి అడవి రక్షణకు చర్యలు తీసుకుంటామన్నారు సంబంధిత ప్రాంతాన్ని పరిశీలించి అధికారులకు పలు మార్గదర్శకాలు జారీ చేశారు. అనంతరం డీఎఫ్ఓ మాట్లాడుతూ



అడవులు ప్రకృతి సమతుల్యానికి మూలాధారం అని,అడవి భూములు ఆక్రమించిన, వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. చెట్ల నరికివేతలు వంటి సమస్యలనునివారించేందుకు కంచే ఏర్పాటు అత్యవసరమని.దానితోపాటు గుట్టపై మొక్కలు పెంచే కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. ప్రభుత్వం మెగా రహదారి ఏర్పాటు ప్రక్రియలో భాగంగా అటవీ ప్రాంతం భూమికి బదులుగా 75 ఎకరాల ఇక్కడ కేటాయించినట్లు తెలిపారు. అటవీ భూమి పచ్చదనాన్ని కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేయాలని ఆయన తెలిపారు.స్థానిక ప్రజలు కూడా అటవీ సంరక్షణలో భాగస్వాములు కావాలని, చెట్లను నాటడం మాత్రమే కాకుండా వాటిని కాపాడటంలో చురుకుగా పాల్గొనాలనిపిలుపునిచ్చారు.అలాగే పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేసి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.ఫారెస్ట్ గుట్ట పక్కనే ఉన్న మరో ప్రభుత్వ గుట్ట10 ఎకరాల విస్తీర్ణంతో రాష్ట్ర ప్రభుత్వం గోదాం నిర్మాణం కొరకు కాంట్రాక్టర్ కు అప్పగించిన విషయం తెలిసిందే.కానీ కాంట్రాక్టర్ అనుమతులు లేకుండా చెట్లను ధ్వంసం చేయడంతో జిల్లా డీఎఫ్ఓ సీరియస్ అయ్యారు.తక్షణమే చెట్లను తొలగించిన కాంట్రాక్టర్ పై కేసు నమోదు చేయాలని కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఫారెస్ట్ కార్యాలయాన్ని సందర్శించారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ డి ఓ కృష్ణ ప్రసాద్, ఎఫ్ ఆర్ ఓ, డిఆర్ఓ ఆయేషా, బీట్ ఆఫీసర్లు ఉష, పద్మ తదితరులు పాల్గొన్నారు.




## ఇసుక ట్రాక్టర్ పట్టివేత, కేసు నమోదు

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఫిబ్రవరి 20:**




అశ్వాపురం మండలంలోని అమ్మగారిపల్లి వద్ద గోదావరి నుంచి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న తాటి శ్రీను నుండి ఇసుక ట్రాక్టర్ ను అశ్వాపురం సీఐ జి అశోక్ రెడ్డి స్వాధీనపరచుకుని ట్రాక్టర్ సీజ్ చేసి పిడిపిపి యాక్ట్ కింద అతనిపై మరియు ట్రాక్టర్ ఓనర్ ఊకె సతీష్ పై కేసు నమోదు చేశారు. ఎవరైనా ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తోలినట్లయితే వారి ట్రాక్టర్లు సీజ్ చేసి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా సీఐ తెలిపారు.

## భద్రాద్రి రామయ్య దర్శనంకు వచ్చి తప్పిపోయిన భక్తుడు

**భద్రాచలం,క్రైమ్ ప్రభాతవార్త:**



భద్రాచలంలో రామాలయంలో స్వామి వారిని దర్శించేందుకు వచ్చిన ఏపీలోని నంద్యాల జిల్లా చాగలమరికి చెందిన పి నరసింలు అనే వ్యక్తి శనివారం ఉదయం నుంచి కనిపించడం లేదని కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఆచాకీ తెలిసిన వారు 9063703260, 7036806602కు సమాచారం అందించాలని కోరారు. భద్రాచలం పరిసర ప్రాంత ప్రజలు సహకరించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## చున్నీతో ఉరివేసుకొని వ్యక్తి మృతి

**భద్రాచలం,క్రైమ్ ప్రభాతవార్త:**

భద్రాచలంలోని జగదీష్ కాలనీలో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న గుండమ్మల రమేష్(34) అనే వ్యక్తి శుక్రవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో చున్నీతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. పట్టణ ఎస్సై రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.... లక్ష్మీ మ్రదేవిపల్లి మండలం బంగారు చిలకకు చెందిన రమేష్ ఓ మహిళతో సన్నిహితంగా ఉండటంతో భార్య కోరం సుమలతతో గొడవలు జరుగుతుండటంతో గత కొంత కాలంగా భద్రాచలంలో నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో ఇటీవల భార్యతో గొడవలు చోటు చేసుకుటుండటంతో ఈ క్రమంలో రమేష్ ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చుట్టు పక్కల వారు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో సంఘటన స్థలంకు చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. అలాగే భార్య కారం సుమలత ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కారేపల్లి లో మెగా ఉచిత ఫిజియోథెరపీ

**కారేపల్లి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:**

మిషన్ వాక్ పౌండేషన్, మిషన్ వాక్ న్యూరో రిహాబ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 22న ఉచితంగా ఫిజియోథెరపీ, రిహాబిలిటేషన్ శిబిరం ను మండల ప్రజలతోపాటు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని గిరిజన నాయకుడు అజ్మీర వీరన్న పేర్కొన్నారు. కారేపల్లి లో శుక్రవారం మాట్లాడుతూ సింగరేణి మండలం కొత్త తండాకు చెందిన స్థాపకులు న్యూరో రిహాబిలిటేషన్ నిపుణులు డాక్టర్ బాధావత్ రవి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈ ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డాక్టర్ రవి 15 సంవత్సరాల అనుభవం కలిగిన అనుభావం ఉందని పేర్కొన్నారు. హైదరాబాద్ తో పాటు బెంగళూరు, పూణే ,జైపూర్ ,ఢిల్లీ, గురుగ్రామ్, ముంబై వంటి నగరాల్లో ఫిజియోథెరపీ సెంటర్లను నడుపుతున్న అనుభవం ఉందని తెలిపారు.శారీరకంగా ఇబ్బందులు పడుతున్న వారి కోసం ఈ ఉచిత ఫిజియోథెరపీ శిబిరం ఏర్పాటుచేసినట్లు,ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారు హైదరాబాద్ వెళ్లలేక ఫిజియోథెరపీ చేయించలేకపోతున్నారని దీనిని దృష్టిలో పెట్టుకుని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## పొన్నెకల్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సరస్వతి విగ్రహం ఏర్పాటు

**కామేపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం పొన్నెకల్లు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహం ఏర్పాటు కొరకు శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. టీజీ టిటిఎఫ్ నాయకులు మాలోత్ రామారావు, ఉపాధ్యాయులు ఎం.రవి విగ్రహాన్ని అందజేయనుండడంతో భూమి పూజ నిర్వహించారు.మండల విద్యాశాఖ అధికారి జి.వెంకట్,కాంగ్రెస్ పార్టీ మండ ల అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి ము ఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను ఉ ద్దేశించి ప్రసంగించారు.విద్యార్థుల విద్యా భివృద్ధి కోసం సరస్వతి దేవి ఆశీస్సులు అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్. కోటేశ్వరమ్మ,ఉపాధ్యాయులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

## కొత్త లింగాల ఏఈ ఎన్.శ్రీనివాసులు

**కామేపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం ముచ్చర్ల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని ముచ్చర్ల టౌన్, సాతానిగూడెం ఫీడర్, బిఎన్ బంజర ,మద్దులపల్లి ఫీడర్లకు శనివారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు కొత్త లింగా ల ట్రాన్స్ కో ఏఈ ఎన్.శ్రీనివాసులు శుక్ర వారం తెలిపారు.ముచ్చర్ల సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు, వ్యవసాయ మో టార్లకు,ఇండ్లకు అంతరాయం కలుగు తుందని తెలిపారు.ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సబ్ స్టేషన్ లో రిపేరు పనులు నిర్వహి స్తున్నందున విద్యుత్ సరఫరాను నిలుపుదల చేస్తున్నట్టు తెలిపారు.ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు, రైతులు, ప్రజలు గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.



## సీతమ్మసాగర్ ప్రాజెక్టు ఇనుము చోరీ

### ట్రాక్టర్ స్వాధీనం,కేసు నమోదు

**అశ్వాపురం, ప్రభాతవార్త పిబ్రవరి 20**



శుక్రవారం మధ్యాహ్నం అమ్మవారి పల్లి వద్ద ఉన్నటువంటి ఎల్ అండ్ టి స్టాక్ యార్డ్ వద్ద నుంచి అమ్మగారి పల్లి కి చెందిన ఒక వ్యక్తి సుమారు 80,000 విలువచేసే ఇనుము సామాగ్రి దొంగతనం చేస్తుండగా అక్కడ సిబ్బంది పట్టుకొని ట్రాక్టర్ తో పాటు పోలీస్ స్టేషన్లో అప్పగించారు.సెక్యూరిటీ జనరల్ మేనేజర్ చక్రవర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిఐ అశోక్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అనారోగ్యంతో పెద్ద కోరుకొండి మాజీ సర్పంచ్ మృతి

**కల్లూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**



కల్లూరు మండల పరిధిలోని పెద్ద కోరుకొండి గ్రామ మాజీ సర్పంచ్ మాదిరాజు జగన్నాథరావు (94) గురువారం రాత్రి అనారోగ్యంతో స్వగృహంలో మృతి చెందారు. ఆయనకు భార్య, పిల్లలు ఉన్నారు. 1966 నుండి 2019 వరకు ఆయన నాలుగు దపాలుగా సర్పంచుగా పని చేశారు. అదేవిధంగా సత్తుపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, పెద్ద కోరుకొండి గింజల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షులుగా 1985లో పనిచేశారు. వారి కుటుంబం జలగం కుటుంబానికి అనుచరులుగా ఉన్నారు. జలగం వెంగళరావు ప్రసాద్ రావు ,వెంకట్రావు, మిత్రులుగా ప్రస్తుతం స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి అనుచరులుగా ఉన్నారు. వారి జీవితాంతం ప్రజలకు అంకితమై సేవలలో ప్రజల మన్ననలు పొంది ప్రజల హృదయాలలో చిరకాలంగా నిలిచిన వ్యక్తి పెద్ద కోరుకొండి, పరిసర గ్రామ ప్రజలకు సుపరిచితులు వారి సేవలు మరువలేవంటూ విషాదఛాయలలో వున్నారు.

## విద్యార్థుల మధ్య గొడవ

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 20, ప్రభాత వార్త:**

ఖమ్మం నగర పరిధిలోని వెలుగుమట్ల సమీపంలో ఉన్న ఓ జూనియర్ కళాశాల హాస్టల్లో కొందరు విద్యార్థులు గొడవలకు దిగారు. ఒకరిపై ఒకరు దాడికి దిగటంతో విషయం తెలుసుకున్న కళాశాల యాజమాన్యం గొడవకు కారకులైన విద్యార్థులపై చర్యలు చేపట్టి సస్పెన్షన్ వేటు వేశారు. స్వల్పంగా గాయపడిన విద్యార్థులను కళాశాల సిబ్బంది ఆస్పత్రికి తరలించి తగిన చికిత్స అందించారు.

# గిరిజన మ్యూజియంను సందర్శించిన అశ్వాపురం జడ్పీ పాఠశాల విద్యార్థులు




**భద్రాచలం ప్రభాతవార్త:** టిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను అశ్వాపురంలో ఉన్న పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాల బాలికలు మరియు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు సిబ్బంది విహారయాత్రలో భాగంగా శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా మ్యూజియంలో పొందుపరిచిన గిరిజనుల అన్ని కళాఖండాలను క్లుప్తంగా తిలకించారు. ఈ సందర్భంగా మ్యూజియంలో గిరిజన కళాఖండాలు తిలకించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు యోగితావేణి మాట్లాడుతూ ఇలాంటి మ్యూజియంలను సందర్శించడం వలన విద్యార్థుల్లో మేధాశక్తి పెరిగి గిరిజన సంస్కృతి సాంప్రదాయాల గురించి పూర్తిస్థాయిలో తెలుసు కుంటారని అన్నారు. అలాగే పాతతరం గిరిజనులు వాడే పనిముట్లు, ఆదివాసి గిరిజనుల సంస్కృతి భాష మరియు గిరిజనుల వేషధారణ కనుమరుగు కనుమరుగు కాకుండా అందరూ ఆచరించే విధంగా ఆయన చేస్తున్న కృషికి మా పాఠశాల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. అలాగే మ్యూజియం ప్రాంగణంలో ఉన్న పాతకాలపు ఇండ్లు వాతావరణం చాలా ప్రశాంతంగా ఉందని పిల్లలు వారు తెచ్చుకున్న భోజనాలు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఒకరికొకరు సంతోషాన్ని పంచుకుంటూ భోజన కార్యక్రమాలు ముగించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు జ్యోతి, రాధా బాయ్, ప్రసన్న, శ్రీలక్ష్మి, పద్మావతి, స్వరూప, సూర్యకాంతం, వరలక్షి ్మ, ఉపాధ్యాయులు శ్రీను, రాందాసు, రామకృష్ణారావు, మ్యూజియం నిర్వాహకులు వీరాస్వామి, మాధవి విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ఆంగ్లంలో పట్టు సాధించాలి

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్**



**భద్రాచలం, టౌన్ ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థిని విద్యార్థులకు తెలుగుతోపాటు ఆంగ్ల భాషలో కూడా ప్రావిణ్యత ఉండాలని, తప్పనిసరిగా ప్రతిరోజు ఆంగ్ల భాషకు సంబంధించిన పదాలు నేర్చుకొని తెలివితో పాటు ఇంగ్లీషులో కూడా ఒకరినొకరు మాట్లాడుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్ విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. శుక్రవారం నాడు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం నందు విద్యార్థినీ విద్యార్థులకు ఎక్స్‌టెన్షన్ లెక్చరర్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తులో ఆంగ్ల భాష పై ప్రణాళికలను రూపొందించుకొని, ఆంగ్ల భాష ఏ విధముగా మాట్లాడుకోవాలో నిర్ణయించుకోవాలోని ఆయన అన్నారు. అనంతరం కెరియర్ ప్లానింగ్ ఇంపాక్ట్ ట్రైనర్ శ్రీనివాసరావు ఆంగ్ల భాష పై పూర్వక పరిజ్ఞానమును విశదీకరించి విద్యార్థిని విద్యార్థులకు పలు సూచనలు ఇస్తూ రాబోవు రోజుల్లో ఆంగ్లం నేర్చుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలను కళాశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు ఉపన్యాసము ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల విభాగం అధిపతి గోపయ్య, శ్రీనివాస్ రెడ్డి, లక్ష ్మయ్య,అకా డమిక్ కోఆర్డినేటర్ హిమజ, అధ్యాపకులు గోపి, శ్రీనివాస్ రెడ్డి, లక్షి ్మ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**- భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాల్**




**భద్రాచలం ప్రభాతవార్త:** బాలబాలికలు విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా చక్కని లక్ష్యాలను నిర్దేశించుకుని గమ్యాన్ని చేరుకునేందుకు ప్రయత్నించాలని భద్రాచలం ఐటిడిఏ పీవో బి. రాహుల్ అన్నారు. భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాలలో శుక్రవారం సాయంత్రం జరిగిన పాఠశాల వార్షికోత్సవ, పదో తరగతి బాలికల వీడ్కోలు వేడుకలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. 9,10 వ తరగతుల నుంచే చక్కగా ఆలోచించాలని, క్రమశిక్షణగా మెలిగి ఉండాలని తెలిపారు. కెరీర్ తో పాటు, ఆరోగ్య పరిరక్షణపై కూడా జాగ్రత్త వహించాలని సూచించారు. చదువుతోపాటు వ్యాయామంపై కూడా దృష్టి సారించాలన్నారు. సమాజంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పుట్టి పెరిగిన సమాజానికి సేవ చేయాలన్నారు. పరిసరాల పరిశుభ్రతకు కూడా చర్యలు చేపట్టాలన్నారు. ఉన్నతరంగాల్లో స్థిరపడిన వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులను గౌరవించాలని, టీచర్ల సలహాలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్ బి.అరుణ కుమారి, భద్రాచలం తహసీల్దారు దనియాల వెంకటేశ్వర్లు, భద్రాచలం గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, వార్డు సభ్యులు నిట్టా రాజు, గురుకులం పాఠశాల ప్రిన్సిపాల్ హేమావతి, గురుకులం కళాశాల ప్రిన్సిపాల్ ఏ.పద్మావతి, పాఠశాల టీచర్లు, పేరెంట్స్, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## నాటక రంగానికి భద్రాద్రి కళాభారతి సేవలు అభినందనీయం

**- భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**




భద్రాచలం, టౌన్ ప్రభాతవార్త:

అంతరించిపోతున్న నాటక రంగానికి భద్రాద్రి కళాభారతి అందిస్తున్న సేవలు అభినందనీయమని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. భద్రాచలంలో శుక్రవారం 24 అంతర్‌రాష్ట్ర నాటకోత్సవ, సాంస్కృతిక సంబరాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. 24 ఏళ్లుగా నాటక రంగానికి జీవం పోస్తూ అనేక కళాకారులను భద్రాచలంకు ఆహ్వానించి ప్రతి ఏడాది నాటకోత్సవ, సాంస్కృతిక సంబరాలను నిర్వహిస్తున్న భద్రాద్రి కళాభారతి సేవలు ఎంతో విలువైనవి అన్నారు. భవిష్యత్తులో సైతం ఇదేవిధంగా వీరి సేవలను కొనసాగించాలని కోరారు. అనంతరం భద్రాచలంకు చెందిన చిన్నారులు సాంస్కృతిక ప్రదర్శనలు కొనసాగాయి. అలాగే పలు నాటికలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సీఐ నాగరాజు, పాకాల దుర్గాప్రసాద్, తాళ్లూరి పంచాక్షరయ్య, సబ్‌జైలరు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నెల నెలా... వెన్నెల హాజరుకానున్న జస్టిస్ ఏ రాజశేఖర్ రెడ్డి

**ఖమ్మంటౌన్ ఫిబ్రవరి 20(ప్రభాతవార్త):** నెల నెలా... వెన్నెల కార్యక్రమంలో భాగంగా ఈనెల 22 వ తేదీ ఆదివారం సాయంకాలం 6 గంటలకు ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రం నందు అమరజీవి అన్నా బత్తుల రవీంద్రనాథ్ కళా సాంస్కృతిక సంస్థ, ఖమ్మం కళాపరిషత్, ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో జరగబోయే నెల నెలా...వెన్నెల 103వ ప్రదర్శనకు జస్టిస్ ఏ రాజశేఖర్ రెడ్డి తెలంగాణ లోకాయుక్త ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని ఆత్మీయ అతిథులుగా రిటైర్డ్ ప్రిన్సిపల్ చావా వెంకయ్య, ప్రముఖ న్యాయవాది కాటంనేని రమేష్ తదితరులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ నెల కార్యక్రమాలలో భాగంగా కళాంజలి హైదరాబాద్ వారి యాగం నాటకం ప్రదర్శన ఉంటుందని స్థానిక కళాకారుల చేత కళా ప్రదర్శనలు ఉంటాయని నెల నెలా...వెన్నెల నిర్వాహకులు అన్నా బత్తుల సుబ్రమణ్య కుమార్, మోటమర్రి జగన్మోహన్రావు, కే దేవేంద్ర, డాక్టర్ నాగబత్తిని రవి, డాక్టర్ వేల్పుల విజేత, నామ లక్షీ ్మనారాయణ, వేముల సదానంద్ లు ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ కార్యక్రమానికి ఖమ్మం పుర ప్రముఖులు కళాభిమానులు కళాకారులు ప్రేక్షకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.




# స్వర్ణభద్రకవచాలతో దర్శనమిచ్చిన రామయ్య

**- దేవస్థానం నిత్యన్నదాన పథకంకు రూ.లక్ష విరాళం**

భద్రాచలం,కల్చరల్ ప్రభాతవార్త:



భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారు శుక్రవారం స్వర్ణభద్రకవచాలతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈసందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అలాగే నిత్యకల్యాణ వేదికలో స్వామి వారికి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యాహవచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగ్యలదారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు. అలాగే దేవస్థానం నిత్యన్నదాన పథకంకు ఏపీలోని విశాఖపట్నంకు చెందిన కె.అపురూప కుటుంబ సభ్యులు రూ.1,11,116లు విరాళంగా అందజేశారు.

# భూ వివాదంలో ప్రజా ప్రతినిధి జోక్యం తగదు

**- వారసత్వంగా సంక్రమించిన భూమిని దౌర్జన్యంగా ఆక్రమించడానికి చూస్తున్నారు**

**దుమ్ముగూడెం . ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండలం లక్షీ ్మనగరం గ్రామపంచాయతీ పరిధిలో కన్నాపురం గ్రామంలో నున్న భూ వివాదంలో ప్రజాప్రతినిధి భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ జోక్యం తగదని అయ్యప్ప రెడ్డి సూర్యావతి రమామని అనే మహిళ శుక్రవారం ఒక ప్రకటనలో ఆరోపించింది వారసత్వంగా తనకు తన కుటుంబానికి సంక్రమించిన 25 ఎకరాల భూమి ఆక్రమించుకోవాలని తన మరిది వారి కుటుంబ సభ్యులు చూస్తున్నారని దానికి భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ జోక్యం తగదని ఆమె హెచ్చరించింది కోర్టు ఆదేశాల ప్రకారం తన భూమిలో వ్యవసాయ పనులు చేస్తుండగా మార్కెట్ కమిటీ చైర్మన్ కొంతమందిని తీసుకొని వచ్చి అట్టి భూమిలో గొడవ చేయుటకు ప్రయత్నించగా డయల్ 100 కు కాల్ చేసి పరిస్థితిని వివరించినట్లు ఆమె తెలిపారు వారసత్వ హక్కుతో నాకు సంక్రమించిన భూమికి మార్కెట్ కమిటీ చైర్మన్ కి సంబంధం ఏమిటని ఆ మహిళ ప్రశ్నించింది ఎన్నో సంవత్సరాలుగా తన భర్తకు సంక్రమించిన భూమిని వారసులుగా మాకు దక్కాలని న్యాయ పోరాటం చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

**- భూవిధ వివాదంలో నాకు సంబంధం లేదు**

**- భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ**

దుమ్ముగూడెం మండలం లక్షీ ్మనగరం గ్రామపంచాయతీ లోనున్న భూ వివాదంలో తనకు ఎటువంటి సంబంధం లేదని తనపై లేనిపోని నిందారోపణలు తగదంటూ భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు గిరిజన మహిళగా తన ఎదుగుదలను చూసి ఒక పార్టీ ఓర్వలేక పోతుందని తనపై రాజకీయ కక్షతో ఆ మహిళను అడ్డం పెట్టుకొని ఆ పార్టీ లేనిపోని ఆరోపణలు చేస్తుందని సీతమ్మ ఖండించారు.

# జూనియర్ కళాశాలకు కంప్యూటర్ల బహుకరణ

**గోవిందరావుపేట ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు శుక్రవారం ఇన్ఫోసిస్ సంస్థ ద్వారా కంప్యూటర్లను బహుకరించారు. ఇన్ఫోసిస్ ఉద్యోగులు రాపాక నాగరాజు స్వాతి దంపతులు ఈ కంప్యూటర్లను కళాశాల ప్రిన్సిపల్కు అందించడం జరిగింది. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ధర్మకంచ, జనగామ ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఇన్ఫోసిస్ సంస్థ అధిపతుల సుధా నారాయణమూర్తి ఆశయాల మేరకు హైదరాబాద్లో పనిచేస్తున్న రాపాక నాగరాజు మరియు స్వాతి దంపతులు కళాశాలలో చదువుతున్న విద్యార్థుల కొరకు మూడు కంప్యూటర్ సిస్టమ్ లను బహుకరణ చేయడం జరిగింది. కంప్యూటర్ల దాత స్వాతి మాట్లాడుతూ నేటి కాలంలో కంప్యూటర్స్



విద్య ఎంతో అవసరం అని నేను పుట్టి పెరిగిన ఈ ప్రాంతంలో ఉన్న కళాశాల విద్యార్థులకు కంప్యూటర్స్ అందించడం చాలా సంతోషం అని భవిష్యత్తులో ఇంకా కొన్ని కంప్యూటర్స్ అందించి కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్, మా శెట్టి సంతోష్, రామిని జగదీష్, పడకంటి రవీందర్ మరియు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

# ఉచితం గ్యాస్ కనెక్షన్లు పంపిణీ

**గోవిందరావుపేట ప్రభాతవార్త.**

మండలంలోని పసర గ్రామపంచాయతీ పరిధిలోని 2వ వార్డులో గ్యాస్ కనెక్షన్ లేక ఇబ్బంది పడుతున్న 20 కుటుంబాలకు శ్రీ ముకుంద ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ వారి సహకారంతో శుక్రవారం ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇప్పించడం జరిగింది. ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెండవ వార్డు సభ్యురాలు జక్కు సదాలక్ష్మి హాజరై లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ ముకుంద గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం జక్కు రాజు గౌడ్ గీతరాణి , అభినవా వినయ్ కుమార్, జక్కు రణదీప్ గౌడ్, గోనెల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడల్లో సిల్వర్ మెడల్స్ పొందిన లావణ్య, వినీత

**విద్యార్థులను అభినందించిన కళాశాల అధ్యాపక బృందం.**

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఫిబ్రవరి 20** ఉమ్మడి వరంగల్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యూత్ వాలీబాల్ క్రీడలు యువతి మరియు యువకులకు 12022026 రోజున నిర్వహించగా అందులో ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల ములుగు విద్యార్థినిలు ఇద్దరు పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. రాష్ట్రస్థాయిలో వాలీబాల్ క్రీడలు 16022026 నుండి 19022026 వరకు నిర్వహించడం






జరిగింది. ఈ రాష్ట్ర స్థాయి పోటీల్లో డిగ్రీ ప్రథమ సంవత్సర విద్యార్థినులు లావణ్య మరియు వినీత పాల్గొని సిల్వర్ మెడల్స్ గెలుపొందారని ప్రిన్సిపల్ బి.ప్రమీల తెలిపారు ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టరు ఏ సృజన కళాశాల ఏ.వో కే .సమ్మయ్య ,పి.డి దీ. అరుణ మరియు టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ సిబ్బంది సిల్వర్ మెడల్స్ గెలుపొందిన విద్యార్థినులను అభినందించారు.

# దళిత నాయకులపై అక్రమ కేసులు

**సుమన్ ని వెంటనే విడుదల చేయాలి: నిమ్మగడ్డ ప్రవీణ్.**

**మంగపేట ఫిబ్రవరి20, ప్రభాతవార్త.** అక్రమంగా అరెస్టు చేసి అదిలాబాద్ సెంట్రల్ జైల్లో రిమాండ్ లో ఉన్న దళిత నాయకులు మాజీ ఎంఎల్ఏ బాల్క సుమన్ను వెంటనే విడుదల చేయాలి నిమ్మగడ్డ ప్రవీణ్ భారత రాష్ట్ర సమితి పార్టీ ములుగు జిల్లా నాయకులు క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు గెలిపించుకోవడానికి మా దళిత నాయకుడు పై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించిన అంతమాత్రాన కేతనపల్లి మున్సిపాలిటీ మీ సొంతం కాదు ఏదేమైనా క్యాతనపల్లి మున్సిపాలిటీ లో గెలిచేది బిఆర్ఎస్ పార్టీ నే ఎగిరేది గులాబీ జెండానే



మంత్రి వివేక్ చెన్నూర్ లో ఎన్ని కుట్రలు పన్నిన వచ్చే ఎలక్షన్లో కూడా గెలిచేది మా దళిత నాయకుడు బాల్క సుమన్ ఇది ప్రజాస్వామ్య రాజ్యమా లేక కాంగ్రెస్ పార్టీ అరాచక రాజ్యమా ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారు మీరు ఎన్ని కుట్రలు చేసిన ఎంతమందిని జైల్లోకి పంపిన ఉద్యమ నాయకుడు బాల్క సుమన్ని వెంటనే విడుదల చేయాలి, ప్రజాపాలన అని చెప్పుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని, ఏద్దేవా చేశారు, మోసపూరిత హామీలతో గద్దెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ ప్రజలను అన్ని విధాలకు ఇబ్బంది పెడుతుందని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వనికి త్వరలోనే తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పుతారు అని అన్నారు

# క్షయ నిర్ధారణ పరీక్షలు

**వెంకటాపురం ప్రభాతవార్త**



వెంకటాపురం మండలంలో ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో క్షయ నిర్ధారణ పరీక్షలు, మొబైల్ ఎక్స రే, తెమడ సేకరణ పరీక్షలు జిల్లా వైద్య అధికారి డాక్టర్ గోపాల్ రావు ,క్షయ ప్రోగ్రాం అధికారి చంద్ర కాంత్ సూచనల ప్రకారం ఉచిత మొబైల్ ఏఐ చెస్ట్ ఎక్సరే స్క్రీనింగ్ క్యాంపును నిర్వహించినట్లు వైద్య అధికారులు తెలిపారు. ఈ శిబిరంలో 148 మందికి ఎక్స్ రే తీయడం,తేమడ సేకరణ జరిగిందని పేర్కొన్నారు. శిబిరం వద్దకు



వచ్చిన వారికి క్షయ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డయాబెటిక్. ఐ పవర్ టెన్షన్. జ్వరం. దగ్గు ఇతర వ్యాధికలిగిన ప్రతి ఒక్కరూ పరీక్ష చేసుకోవాలని తెలిపారు. ఆధునిక ఆర్టిఫిషియన్ ఇంటిలిజెంట్ టెక్నాలజీ తో ఐదు నిమిషాలలో ఎక్రే పరీక్ష పూర్తవుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో టీవీ లెటర్ ఇండియా డిస్టిక్ కోఆర్డినేటర్ టి రాజు, ఎక్రే టెక్నీషియన్ సంతోష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది టిబి సూపర్వైజర్ వెంకటేశ్వరరావు. పి హెచ్ ఎన్. యాకమ్మ. హెచ్ ఇ ఓ కోటిరెడ్డి, హెచ్ వి రామలక్ష్మి, ఏఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్ , ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేవన్నపేట పంప్ హవుజ్‌నీ సందర్శించిన మాజీ మంత్రి తన్నీరు. హరీష్ రావు

**కాజిపేట్ ఫిబ్రవరి20(ప్రభాత వార్త)** వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ 65వ డివిజన్ పరిధిలోని దేవన్నపేట గ్రామంలోని జువ్వాడి



చొక్కా రావు దేవాదుల ఎత్తిపోతల పథకంను (దేవన్నపేట పంప్ హవుజ్ 3 31 ఎండబ్ల్యూ ఫేజ్3)బి.ఆర్ ఎస్.ఎల్.పి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి, తన్నీరు.హరీష్ రావు తో కలిసి పరిశీలించి అనంతరం నిర్వహించిన ప్రెస్ మీట్ కార్యక్రమంలో పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, అరూరి. రమేష్ ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్, చల్లా ధర్మారెడ్డి,పెద్ది సుదర్శన్ రెడ్డి,గండ్ర వెంకటరమణారెడ్డి,మాజీ కార్పొరేషన్ చైర్మన్లు నాగూర్ల వెంకన్న,ఎర్రోళ్ల శ్రీనివాస్, మర్రి యాదవ రెడ్డి,ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల కేంద్రంగా ఓరుగల్లు...

**ప్రతిభను గుర్తించేందుకే సీఎం కప్..**

**ఎంపీ కడియం కావ్య**

**అట్టహాసంగా సీఎం కప్ అథ్లెటిక్స్ పోటీలు**

**ప్రభాతవార్త సుబేదారి:** క్రీడాకారులకు కావలసిన కనీస సౌకర్యాలను సమకూరుస్తూ వారిని అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు వరంగల్ ఎంపీ కడియం కావ్య తెలిపారు. సీఎం కప్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు శుక్రవారం సాయంత్రం హనుమకొండ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీ మాట్లాడుతూ ప్రతిభ ఉండి ప్రోత్సాహం కరువైన నైపుణ్యం గల క్రీడాకారులను గుర్తిస్తూ వారిని ప్రోత్సహించేందుకు ఈ పోటీలు దోహదపడతాయన్నారు. జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులకు నిలయమైన ఓరుగల్లులో ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని మెరుగైన క్రీడా సదుపాయాలు సమకూర్చినట్లు చెప్పారు. చిన్నారులను బాల్యం నుండే క్రీడల పట్ల ఆకర్షితుల్ని చేసేందుకు హన్మకొండలో క్రీడా పాఠశాల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడల్లో భాగస్వాములు అయితే మానసికంగా దృఢంగా ఉంటారు అన్నారు. మరో అతిధి వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం క్రీడలను నిర్లక్ష్యం చేసిందన్నారు. అన్ని రంగాలతో పాటు క్రీడా రంగాన్ని ప్రోత్సహించాలనే సంకల్పంతో స్వతహాగా క్రీడాకారుడైన ముఖ్యమంత్రి నేతృత్వంలో గత రెండేళ్లుగా గణనీయంగా క్రీడల అభివృద్ధి జరిగిందన్నారు. ఫలితంగా అంతర్జాతీయ వేదికపై తెలంగాణ క్రీడాకారులు పతకాల పంట పండిస్తున్నట్లు తెలిపారు. హనుమకొండ కేంద్రంగా కోట్లాది రూపాయల వ్యయంతో క్రీడా మౌలిక సదుపాయాలు కల్పించినట్లు చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. . ఆటగాళ్లు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ అందుకనుగుణంగా నగదు నజరానాలను పొందవచ్చన్నారు. గత కొన్నేళ్లుగా జె ఎన్ ఎస్ వేదికగా కోట్లాది రూపాయల వ్యయంతో క్రీడలు అభివృద్ధి జరిగిందన్నారు. జిల్లా క్రీడలు యువజన అధికారి అశోక్ కుమార్ మాట్లాడుతూ 33 జిల్లాల నుండి దాదాపు 1600 మంది క్రీడాకారులు హాజరైనట్లు చెప్పారు. అనంతరం ఎంపీ కడియం కావ్య ఈ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సారంగపాణి, వరంగల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ చైర్మన్ గట్టు మహేష్ బాబు, హనుమకొండ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు,డా.పి.రమేష్ రెడ్డి, ఎస్జీఎఫ్ సెక్రెటరీ ప్రశాంత్, పెటా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన క్రీడాకారులు, కోచ్ లు, మేనేజర్లు పాల్గొన్నారు.



# అధికారులకు, ఉద్యోగులకు క్యాన్సర్ దినోత్సవ అవగాహన సదస్సు







**రుద్రంపూర్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:**

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ నందు జనరల్ మేనేజర్ కార్యాలయ అధికారులకు, ఉద్యోగులకు మెడికల్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెయిన్ హాస్పిటల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లలిత కుమారి మాట్లాడుతూ... ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4న ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ క్యాన్సర్ దినోత్సవంను నిర్వహిస్తారు. ఈ దినోత్సవాన్ని యూనియన్ ఫర్ ఇంటర్నేషనల్ కాన్సర్ కంట్రోల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం క్యాన్సర్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, ముందస్తు నిర్ధారణ మరియు సమయానుకూల చికిత్స ప్రాముఖ్యతను తెలియజేయడం, అలాగే క్యాన్సర్ బాధితులకు మానసిక, సామాజిక మద్దతు కల్పించడం అని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం లక్షలాది మంది క్యాన్సర్ బారిన పడుతున్నారు. ఊపిరితిత్తుల క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, నోటి క్యాన్సర్ వంటి అనేక రకాల క్యాన్సర్లు విస్తరిస్తున్నాయి. జీవనశైలిలో మార్పులు, పొగాకు వినియోగం, మద్యపానం, అసమతుల్య ఆహారం, వ్యాయామం లోపం, కాలుష్యం వంటి కారణాలు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతున్నాయని నివారణ, ముందస్తు నిర్ధారణ క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తిస్తే చికిత్స విజయవంతమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, పొగాకు వినియోగాన్ని పూర్తిగా మానేయడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, రోజువారీ వ్యాయామం చేయడం ద్వారా క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. మహిళలు రొమ్ము మరియు గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం అత్యంత అవసరమని అన్నారు. "క్యాన్సర్‌పై అవగాహన – జీవన రక్షణకు మొదటి అడుగు" అనే సందేశంతో, మనమందరం కలిసి క్యాన్సర్‌ను ఎదుర్కొని, బాధితులకు మద్దతుగా నిలుద్దామని, సమయానికి నిర్ధారణ, సరైన చికిత్స, ధైర్యం ఉంటే క్యాన్సర్‌ను జయించవచ్చని అన్నారు. అనంతరం డాక్టర్ జీఎం కార్యాలయంలోని అధికారులు, ఉద్యోగస్తులు క్యాన్సర్ పై అడిగిన సందేహాలను నివృత్తి పరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, ఎజీఎం (ఫైనాన్స్) ఈ. భీభాత్స, ఎజీఎం (పర్సనల్) జీవి. మోహన్ రావు, రుద్రంపూర్ డిస్పెన్సరీ మెడికల్ సూపరింటెంట్ ఏం పరశురాములు, మెయిన్ హాస్పిటల్ హెల్త్ డాక్టర్ డి లలిత కుమారి, జనరల్ మేనేజర్ కార్యాలయంలోని వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ సిబ్బందికి శిక్షణా తరగతుల ముగింపు...

**- సెక్యూరిటీ సిబ్బంది అందరికీ క్రమశిక్షణ ముఖ్యం**

**- ట్రైనింగ్ అధికారి ఎండి.జాకీర్ హుస్సేన్**



**రుద్రంపూర్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:**

సింగరేణి వ్యాప్తముగా ఉన్న ఎస్ పిసి సెక్యూరిటీ గార్డులకు విడతల వారీగా నిర్వహించే ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతుల లో భాగముగా నాలుగు రోజుల పాటు కొత్తగూడెం ఎస్ పిసి ట్రైనింగ్ సెంటర్ లో నిర్వహించిన 54వ ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతులు ముగిసాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి యం.డి. జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ... సెక్యూరిటీ సిబ్బంది అందరికీ క్రమశిక్షణ అనేది ముఖ్యం అని, మనం క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నపుడే మనకు గుర్తింపు వస్తుందని, ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణ సెక్యూరిటీ సిబ్బంది అందరికీ అవసరం అని, ఈ శిక్షణ వలన డ్యూటీ జీవితం లోనే కాకుండా, వ్యక్తిగతంగా కూడా ఉపయోగ కరమైనదని, ఈ నాలుగు రోజుల శిక్షణా కాలంలో ట్రాఫిక్ రెగ్యులేటరీ చట్టం, మాండేటరీ, కాషనరీ, ఇన్ఫర్మేటరీ సిగ్నల్స్, ట్రాఫిక్ పాయింట్ మన్ డ్యూటీస్, క్రౌడ్ కంట్రోల్ వంటి అంశాలపై అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీచే పూర్తి అవగాహన కలిగించడం జరిగినదని తెలిపారు. ఈ శిక్షణ వలన ఎటువంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా, మెయిన్ గేటు వద్ద, చెక్ పోస్ట్ ల వద్ద రద్దీ లేకుండా సాఫీగా అందరు తమ విధులను సక్రమంగా నిర్వహించేందుకు దోహదం చేస్తుంది అని, యస్ పిసి విభాగము పటిష్టంగా ఉండేందుకు కావలసిన అన్ని రకాల చర్యలు, యస్ పిసి ట్రైనింగ్ సెంటర్ అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు యాజమాన్యం అందిస్తుంది అని, కావున సెక్యూరిటీ సిబ్బంది అందరు మెరుగైన వృత్తి నైపుణ్యంతో, అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ, సింగరేణి ఆస్తులు, స్థలాలను పరిరక్షించాలని, సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలి అని తెలిపారు. అనంతరం ఉత్తమ ట్రైనీలుగా ఎంపిక అయిన శ్రీనివాసరావు, శ్రీనివాస్ కు బహుమతి ప్రదానం చేసారు. శ్రీ జ్యోతి అనాథ వృద్ధుల శరణాలయ నిర్వాహకులకు నిత్యవసరాలను వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో డి. నారాయణరెడ్డి, ట్రైనింగ్ ఇన్ స్పెక్టర్, ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్వాల దంపతులకు ఘన సత్కారం

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 46వ డివిజన్ కార్పొరేటర్‌గా కొత్వాల విమలాదేవి గెలుపొందిన సందర్భంగా పాండురంగాపురం ప్రాంత నాయకులు కొత్వాల దంపతులను ఘనంగా సత్కరించారు. రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు సతీమణి విమలాదేవి విజయాన్ని పురస్కరించుకుని నాయకులు శాలువాలు, పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో సాధించిన ఈ విజయం అభివృద్ధికి నాంది కావాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ డివిజన్ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# టేకులపల్లి గ్రంథాలయాన్ని సందర్శించిన ఐటీడీఏ పిఓ రాహుల్

**టేకులపల్లి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :**

టేకులపల్లి మండలం గ్రంథాలయ శాఖ కార్యాలయ భవనాన్ని సందర్శించిన ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాహుల్ గ్రంథాలయ భవనం శిధిలవస్థకు చేరడంతో ఈ విషయాన్ని వారి దృష్టికి తీసుకువెళ్లిన గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు టేకులపల్లి గ్రంథాలయ బాధ్యులు ఆర్.నాగన్న వారు స్పందించి నూతన భవన నిర్మాణానికి భూమి సేకరిస్తే త్వరలోనే బిల్డింగ్ శాంక్షన్ చేపిస్తానని హామీ ఇచ్చారు విద్యార్థులు కొత్తగూడెం ఇల్లందు ప్రాంతాలకు వెళుతూ ఉండడంతో ఈ నిర్ణయాన్ని వారు తీసుకున్నట్లు తెలిపారు.




# మేయర్‌ను సత్కరించిన బంజారా సంఘాల జేఏసీ

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:**



కొత్తగూడెం నగర పాలక సంస్థ తొలి మేయర్‌గా ఎన్నికైన మూడ్ గణేష్ నాయక్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బంజారా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. శుక్రవారం కార్పొరేషన్ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో జేఏసీ నాయకులు మేయర్‌ను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి మేయర్‌గా ఎన్నికై సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా జాక్ వైస్ చైర్మన్ వీరు నాయక్ మాట్లాడుతూ... బంజారాల సంస్కృతి, సాంప్రదాయాలను సంరక్షించడంతోపాటు బంజారాల అభ్యున్నతి కోసం మేయర్ గణేష్ కషి చేస్తారని ఆకాంక్షించారు. బంజారాలు అధికంగా నివాసం ఉండే డివిజన్లపై దష్టి సారించి రోడ్లు, డ్రెయిన్లతోపాటు ఇతర అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో బంజారాలు సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు వీలుగా బంజారా భవన్ ఏర్పాటు కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ స్థలాన్ని గుర్తించడంతోపాటు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించి బంజారా భవన్ నిర్మించాలని కోరారు. ఈ మేరకు మేయర్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం మేయర్ గణేష్ నాయక్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ మేయర్‌గా కార్పొరేషన్ పరిధిలోని బంజారాలతోపాటు అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ గౌరవ సలహాదారులు, టిఎస్ టిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రాములు నాయక్, జేఏసీ ప్రధాన కార్యదర్శులు గుగులోత్ కేశవ్, మూడ్ జయరాం, ట్రెజరర్ బానోత్ రమేష్, కో–కన్వీనర్లు భద్రు నాయక్, భూక్యా బాబులాల్ నాయక్, సపవత్ బాలకృష్ణ నాయక్, భూక్యా మోహన్ రాథోడ్ నాయక్, మోతిలాల్ నాయక్, జేఏసీ మహిళా కన్వీనర్ బట్టు మంజుల బాయి, గణేష్ మహారాజ్, హరి నాయక్, సత్యనారాయణ, అశోక్ చౌహాన్, బానోత్ రమేష్ నాయక్, కృష్ణ నాయక్, రామకృష్ణ నాయక్, చందర్ నాయక్, నగేష్ నాయక్, రాంబాబు నాయక్, భరత్ నాయక్, బానోత్ వినోద్ నాయక్, హనుమా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ కొనసాగించాలి

**- పెన్షన్ విధానం పై ఉపాధ్యాయుల డిమాండ్**

**టేకులపల్లి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :**



టేకులపల్లి మండల టీఎస్ సిపి ఎస్ ఈ యు ఉపాధ్యాయ శాఖ ఆధ్వర్యంలో సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని పాత పెన్షన్ పద్ధతిని కొనసాగించాలని డిఏ బకాయిలు ఏక మొత్తంగా చెల్లించాలని రేకుల తండా పాఠశాలలో సమావేశమై కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టీఎస్ సిపి ఎస్ ఈ యు బాధ్యులు మూడ్ రమణ, నాగు నాయక్, హథిరాం, జైల్ సింగ్, బాలాజీ, వీరన్న, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కేఓసీలో కాలుతున్న లో గ్రేడ్ బొగ్గు నిల్వలు..

**- కాలుతున్న బొగ్గు నుండి వచ్చే విష వాయువుతో ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం..**

**- సింగరేణికి కోట్లలో నష్టం...**

**టేకులపల్లి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :**



కోయగూడెం ఓసి లో అన్ గ్రేడ్ బొగ్గు నిల్వలు లక్షల టన్నుల మేర పేరుకుపోయాయి. అన్ గ్రేడ్ బొగ్గును కేఓసి అధికారులు సొమ్ము చేసుకోవడంలో ఘోరంగా విఫలమయ్యారునే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఫలితంగా బొగ్గు నిల్వలు మంటల్లో బుగ్గి అవుతున్నాయి.

**- లక్షల టన్నుల మేర అన్గ్రేడ్ బొగ్గు నిల్వలు**

కోయగూడెం ఓసి లో ప్రతిరోజు 3000 టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతూ ఉంటుంది. కాగా బొగ్గులో నాణ్యత లేకపోవడంతో నాణ్యమైన బొగ్గును , షెల్ ను వేరుచేసి కోల్ యార్డులలో నిలువ చేశారు. గ్రేడ్ బొగ్గును మాత్రమే సరఫరా చేస్తుండగా ఆన్ గ్రేడ్ బొగ్గు నిల్వలు మాత్రం కొండలను తలపిస్తూ పేరుకుపోయాయి. గత రెండు మూడు నెలలుగా ఇదే పరిస్థితి నెలకొంది. కాగా ప్రస్తుతం ఎండలకు బొగ్గు నిల్వలుకు మంటలు మరింతగా అంటుకున్నాయి. కేఓసీ అధికారులు నామమాత్రంగా నీళ్లు పెట్టి చేతులు దులుపుకుంటున్నారు. కానీ బొగ్గును ప్రవేట్ పరిశ్రమలకు ఎలా విక్రయించాలనే దానిపై శ్రద్ధ చూపకపోవడం శోచనీయం.



**- బొగ్గు పోగతో సమీప గ్రామాల ప్రజలకు ముప్పు..**

బొగ్గు నిల్వలు ప్రతిరోజు కాలిపోతుండం వలన దాని ద్వారా వచ్చే పొగల వలన కే ఓ సి పరిసర ప్రాంతాలలో వాతావరణ కాలుష్యం పెరిగిపోయింది. ప్రజలు శ్వాసకోశ సంబంధిత వ్యాధులకు బారిన పడే ప్రమాదం పొంచి ఉంది.

**- బాడీ లారీలకి ఎందుకు ఇవ్వడం లేదు..?**

క ఓ సి నుంచి ప్రైవేట్ పరిశ్రమలకు ప్రతిరోజు బాడీ లారీల ద్వారా అనుగ్రేడ్ బొగ్గును తరలిస్తుంటారు. అయితే కె ఓ సి యాజమాన్యం పరిమిత సంఖ్యలో బాడీ లారీలకు అనుమతి ఇవ్వడం తావిస్తుంది. ప్రతిరోజు వందల సంఖ్యలో బాడీ లారీలు చెక్పోస్ట్ సమీపంలోని యార్డ్ లోడింగ్ లేక రోజుల తరబడి ఎదురు చూస్తుంటారు. కానీ నిల్వ ఉన్న బొగ్గు నిల్వలకు అనుగుణంగా ప్రైవేట్ పరిశ్రమలకు బొగ్గును విక్రయిస్తే ఆన్ గ్రేడ్ బొగ్గు నిల్వలు ఎప్పుడో తగ్గిపోయేవి. కానీ అధికారులు ఉదాసీలత కారణంగా లక్షల టన్నుల అన్ గ్రేడ్ బొగ్గు నిల్వలు బుగ్గి అవుతున్నాయి. సింగరేణి సంస్థకు కోట్లాది రూపాయల నష్టం వాటిల్లుతుంది. కే ఓ సి అధికరణ నిర్వాకమే ఇందుకు ప్రధాన కారణమని ఆరోపణలు వెల్లువెత్తున్నాయి.

**- కే ఓ సి పిఓ అధికారి వివరణ :**

ఇదే విషయమై కోయగూడెం ఓసి ప్రాజెక్ట్ అధికారి గోవిందరావును వివరణ అడిగేందుకు పలుమార్లు ప్రయత్నించినప్పటికీ ఆయన స్పందించలేదు.




## పెన్షనర్స్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి..

**- పిఆర్పిప జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు వైవి**

**బోనకల్, ప్రభాతవార్త :** పె న్షనర్ బకాయిలను వెంటనే చెల్లించాలని పి ఆర్ టి యు జిల్లా కన్వీనర్ ఎలమద్ది వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జరిగిన విలేకరుల సమావేశంలో వైవీ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన పెన్షనర్స్ కు రావలసిన బకాయిలను వెంటనే విడుదల చేసి, వారికున్న సమస్యల నుండి విముక్తి పొందేలా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ పొంది 22 నెలలు గడుస్తున్నప్పటికీ , గ్రాట్యువిటీ, కమిటేషన్ జిపిఎఫ్, జిఐఎస్, లీవ్ ఎన్కాష్మెంట్ ఇవ్వకపోవడం వల్ల, పెన్షనర్లు ఆర్థిక ఇబ్బందులతో తీవ్రంగా మనోవేదన చెందుతున్నారని వై వి తెలియజేశారు.పిఆర్సి ను వెంటనే ప్రకటించాలని, బకాయిలో ఉన్న డి.ఎ లను విడుదల చేయాలని కోరారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



# దేవుడు వరమిచ్చినా పూజారి ..!?

**- వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కృషి ఫలితం**

**- మార్కెట్ యార్డ్ నిర్మాణానికి 3 కోట్లు మంజూరు**

**- నెలలు గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోని పనులు**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20:**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే పాతికేళ్లుగా పత్తి కొనుగోళ్లలో జూలూరుపాడు తాత్కాలిక మార్కెట్ ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది. జూలూరుపాడు మార్కెట్లో పత్తి కొనుగోళ్లతో పాటు ఎగుమతులు కూడా గణనీయమైన స్థాయిలో జరుగుతాయి. ఏన్కూరు వ్యవసాయ మార్కెట్ పరిధిలో జూలూరుపాడు మండలం ఉండటంతో మండల కేంద్రంలో తాత్కాలిక మార్కెట్ యార్డును ఏర్పాటు చేశారు. రెండు దశాబ్దాలుగా జూలూరుపాడు మార్కెట్ నుంచి కోట్ల రూపాయల ఆదాయం ప్రభుత్వానికి సమకూరుతోంది. పేరుకు ఏనుకూరు వ్యవసాయ మార్కెట్ కేంద్రం అయినా గానీ జూలూరుపాడు తాత్కాలిక మార్కెట్ యార్డ్ లోనే పత్తి కొనుగోళ్ల అత్యధిక స్థాయిలో జరుగుతుంటాయి. ఇక్కడి మార్కెట్ కు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చండ్రుగొండ, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి, పాల్వంచ, కొత్తగూడెం, టేకులపల్లి, బూర్గంపాడు, భద్రాచలం ప్రాంతాలతో పాటు ఖమ్మం జిల్లాలోని పలు మండలాల నుంచి రైతులు పత్తి అమ్ముకునేందుకు మార్కెట్కు వస్తుంటారు. ఉమ్మడి జిల్లానే కాకుండా సరిహద్దు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని తిరువూరు, గంపలగూడెం పరిసర ప్రాంతాల రైతులు కూడా తాము పండించిన పత్తి పంటను జూలూరుపాడు మార్కెట్లోనే అమ్మకాలు జరుపుతారు. జూలూరుపాడు మార్కెట్లో రైతులకు మంచి ధర లభిస్తుందనే నమ్మకంతో పాటు ఇక్కడ వ్యాపారులు కూడా రైతులకు అనుకూలమైన ధరను నిర్ణయిస్తుండటం ఒక కారణంగా మారింది. అంతేగాక ఇక్కడ కొనుగోలు చేసిన పత్తిని వ్యాపారులు తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్, భువనగిరి, కరీంనగర్, ఆదిలాబాద్ ప్రాంతాల్లోని జిన్నింగ్ మిల్లులతోపాటు గుజరాత్ వంటి రాష్ట్రాలకు ఎగుమతులు చేస్తుంటారు. జూలూరుపాడు తాత్కాలిక మార్కెట్ ద్వారా ప్రభుత్వానికి ప్రతి ఏటా లక్షల రూపాయల ఆదాయం రావడంతో పాటు, దాదాపు 1000 మంది నిరుపేద కూలీలకు పని దొరుకుతుంది. ఏడాదిలో దాదాపు ఆరు నెలల పాటు హమాలీలు లారీలకు పత్తి లోడింగ్ పనుల్లో బిజీగా ఉంటారు. ఇంత ప్రాధాన్యత కలిగిన తాత్కాలిక మార్కెట్ యార్డు నిర్వహణ కోసం ప్రత్యేకంగా భూమిని కేటాయించకపోవడంతో ఎంతో కాలంగా లీజు



భూముల్లోనే కొనుగోళ్ల నిర్వహణ సాగుతోంది. అంతేగాక యార్డులో ఎటువంటి కనీస వసతులు కూడా లేకపోవడం పెద్ద ప్రమాదకర సమస్యగా మారింది. ప్రాధాన్యత సంతరించుకున్న జూలూరుపాడు తాత్కాలిక మార్కెట్ యార్డును జిల్లాల విభజన అనంతరం ప్రత్యేక వ్యవసాయ మార్కెట్ గా ఏర్పాటు చేయాలని రైతులు, రైతు సంఘాల నాయకులు పలుమార్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వస్తున్నారు. ఇదిలా ఉండగా గత ఏడాది నుంచి పత్తి కొనుగోళ్ల కోసం లీజు భూమి కూడా దొరకకపోవడంతో తాత్కాలిక మార్కెట్ యార్డ్ నిర్వహణ ప్రశ్నార్థకంగా మారింది. గత మూడేళ్ల క్రితం 218 సర్వే నంబర్లో 10ఎకరాల ప్రభుత్వ భూమిని మార్కెట్ యార్డు కోసం ప్రభుత్వం కేటాయించింది. ఈ భూమి స్వరూపం మొత్తం పెద్దపెద్ద గుట్టలతో కూడి ఉండటంతో ఉపయోగకరంగా లేకుండా పోయింది. రైతులు, రైతు కూలీలు, హమాలీలు, ట్రేడర్లు తమ సమస్యను పరిష్కరించాలని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. ఎట్టకేలకు ఎమ్మెల్యే కృషి ఫలితంగా గత ఏడాది జులై నెలలో ప్రభుత్వం మార్కెట్ నిర్మాణం కోసం 3 కోట్ల రూపాయలను నిధులు మంజూరు చేసింది. అంతేకాక టెండర్ల ప్రక్రియను కూడా వేగవంతంగా పూర్తి చేశారు. కానీ నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభానికి నోచుకోకపోవడం, కాంట్రాక్టర్ జాప్యం పట్ల పలు విమర్శలు తలెత్తుతున్నాయి. "దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించడం లేదనే" సామెతగా మార్కెట్ యార్డ్ నిర్మాణం తీరు మారినట్లుందని జనం చర్చించుకుంటున్నారు. సకాలంలోనే మార్కెట్ యార్డ్ నిర్మాణం పనులు పూర్తయితే వచ్చే సీజన్లో పత్తి కొనుగోళ్లకు ఇబ్బందులు తొలగుతాయని, నిరక్ష ్యం చేస్తే మళ్లీ సమస్యలు తప్పవని పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి తక్షణమే జూలూరుపాడు తాత్కాలిక మార్కెట్ యార్డు నిర్మాణ పనులు ప్రారంభించేందుకు తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికురాలు తంబర్ల లక్ష్మి మృతి

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20:**



మండల పరిధిలోని వెంగన్నపాలెం గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికురాలు తంబర్ల లక్షి ్మ శుక్రవారం ఆకస్మికంగా కన్నుమూశారు. ఆమె భౌతికకాయాన్ని పలువురు రాజకీయ నాయకులు, గ్రామ పంచాయతీ అధికారులు, ఉద్యోగులు, కార్మికులు సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికురాలుగా ఎన్నో ఏళ్లుగా విధులు నిర్వహిస్తూ సిఐటియు చేస్తున్నటువంటి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే వారని అన్నారు. కార్మికుల కోసం సమ్మెలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాల్లో ముందుండి కార్మికుల ఐక్యం చేసేందుకు కృషి చేసే వారని అన్నారు. కార్మికుల జీతాలు పెంపు కోసం, మరియు ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన పలు ఉద్యమాల్లో ఆమె పాల్గొన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు, మాజీ ఉపసర్పంచ్ దేవరకొండ కిరణ్, కాకటి నరేందర్, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు, సిపిఐ (ఎంఎల్)మాస్ లైన్ జిల్లా నాయకులు బానోతు ధర్మా, యూనియన్ మండల అధ్యక్షులు నాగు, కార్యదర్శి బానోతు ధనవంతురావ్, ఈరు, వినోద్, నరేష్, రజిని, విజయ, సంజీవరావు, హరిసింగ్, నవీన్, బుజ్జి, మురళి, రాంబాబు, సేవ్య, కళావతి, మాంగిణి, సిపిఎం మండల కార్యదర్శి నరేష్, సిఐటియు మండల కన్వీనర్ బోడ అభిమిత్ర, గార్లపాటి వెంకటి, వల్లమల్ల చందర్ రావు, లక్ష ్మయ్య పలువురు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.



# అన్ని బ్యాంకు లింకేజీలు వంద రిపేమెంట్ చేయించాలి

**- సెర్ప్ ద్వారా చేపడుతున్న అన్ని కార్యక్రమాలపై దిశానిర్దేశం**

**- జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.విద్యాచందన**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:**

భద్రాద్రి జిల్లా మహిళా సమాఖ్య సమావేశం చుంచుపల్లి మండల సమాఖ్య కార్యాలయం లో నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి యం. విద్యాచందన ముఖ్య అతిధిగా హాజరై జిల్లా సమాఖ్య సభ్యులకు సెర్ప్ ద్వారా చేపడుతున్న అన్ని కార్యక్రమాలపై దిశానిర్దేశం చేయటం జరిగింది. ముఖ్యంగా ప్రాజెక్ట్ ద్వారా సంఘ సభ్యులకు ఇచ్చిన సి. ఐ. ఎఫ్, స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ డబ్బును 100 శాతం రిపేమెంట్ చేయించాలని ఆదేశించారు. పిఎంకేఎస్వై ద్వారా చేపడుతున్న అన్ని కార్యక్రమాలను గ్రౌండింగ్ పూర్తచేయాలని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా చేపడుతున్న యూనిఫామ్ లు స్కూల్ విద్యార్థులకే కాకుండా ప్రభుత్వం ఈసారినుండి ఆర్టీసీ డ్రైవర్స్, మెడికల్ అండ్ హెల్త్, ఫైర్ డిపార్మెంట్ కు సంబందించిన యూనిఫామ్ లు కూడా మహిళా సంఘాలకే ఇస్తుందని, యూనిఫామ్ లు కొలతల ప్రకారం మంచిగా కుట్టాలని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా నడుస్తున్న ధాన్యం కొనుగోలు సెంటర్స్ మంచిగా నడపాలని, వచ్చే సీజన్ కి ఇంకా ఎక్కువ సెంటర్లు పెట్టటానికి ముందుకు రావాలి అని చెప్పారు. జిల్లాలో మంజూరైన గ్రామ సంఘ భవనాల నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా చూడాలని తెలిపారు. జిల్లాలో 10 వ తరగతి విద్యార్థులందరు బాగా చదివి 100 శాతం పాస్ అయ్యేలా ప్రతీ గ్రామం లోను వీఓఏ, గ్రామ సంఘ పాలక వర్గ సభ్యులు బాధ్యత తీసుకోవాలి అని ఆదేశించారు. గ్రామాల్లో 10వ తరగతి,



ఇంటర్ ఐ. టి. ఐ, పూర్తి చేసిన 30 సంవత్సరాల లోపు వయసున్న యువతీ యువకుల వివరాలు డిఆర్డిఏ కు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డి.ఆర్.డి. ఓ. నీలేష్ , జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి సోయం సుజాత, అన్ని మండల సమాఖ్యల అధ్యక్షులు, డీపీఎం ఎన్ఎఫ్, ఆర్ఎం, అన్ని మండలాల అకౌంటెంట్ లు పాల్గొన్నారు.



## సిపిఐలో చేరిన సర్పంచ్ సరస్వతి

**- కండువా కప్పి ఆహ్వానించిన కూనంనేని**

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:**



పాల్వంచ మండల పరిధిలోని నారాయణరావుపేట ఎస్సీ కాలనీ సర్పంచ్ బండా సరస్వతి సిపిఐ పార్టీలో చేరారు. ఆమెకు ఎంఎల్ కూనంనేని సాంబశివరావు శుక్రవారం ఎర్రకండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఇండిపెంటెంట్ అభ్యర్థిగా మొన్నటి గ్రామపంచాయితీ ఎన్నికల్లో 178 ఓట్ల మెజార్టీతో సర్పంచ్గా గెలిచిన సరస్వతి ఎంఎల్



కూనంనేని సాంబశివరావు సారధ్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితురాలై సిపిఐ చేరినట్లు తెలిపారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రామ పంచాయితీ సమగ్రాభివృద్ధి సాధించాలంటే అది సిపిఐతోనే సాధ్యమని ఆమె అన్నారు. అనంతరం ఎంఎల్ఏ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలో చేరిన సర్పంచ్ సరస్వతి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటు పడాలని, పంచాయితీలో ఉన్న ప్రతీ సమస్యను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేయాలని, ప్రజలతో మమేకమై ముందుకు సాగాలని సూచించారు. పాల్వంచ మండల సిపిఐ అనుబంధ రైతు సంఘం అధ్యక్షులు కొంగర అప్పారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికలో సిపిఐ నాయకులు వాసిరెడ్డి మురళీ, సలిగంటి శ్రీనివాస్, బొర్రా కేశవులు, రాంబాబుతో పాటు తదితరులున్నారు.

# కళాశాలలో మెరుగైన విద్యా బోధన చేయాలి...

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:**

పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ కళాశాలల్లో మెరుగైన విద్యాబోధన కొనసాగించాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసిన సరస్వతి మాత విగ్రహాన్ని శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా ఆవిష్కరించారు.



ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జూనియర్ కాలేజీ అభివృద్ధి కోసం ప్రభుత్వంతో మాట్లాడి రూ.3.86 కోట్లు మంజూరు చేయించడం జరిగిందన్నారు. గతంలో కూడా కళాశాల నూతన భవన సముదాయం కోసం రూ.కోటి రూపాయలు, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ విభాగం నుంచి రూ.58 లక్షలు మంజూరు చేయించానన్నారు. ఇక్కడ చదువుకునే పేద విద్యార్థులకు వారికి అర్థమయ్యే పద్ధతిలో లెక్చరర్లు ముందుగానే సిద్ధమై బోధించాలన్నారు. మంచి చదువు ఉంటేనే సమాజంలో గౌరవం, గుర్తింపుతో పాటు విదేశాల్లో చదువుకునే అవకాశం ఉంటుందన్నారు. అందుకే ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకోవాలని ఎమ్మెల్యే కూనంనేని పిలుపునిచ్చారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కత్తి రమేష్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, విద్యానగర్ పంచాయతీ సర్పంచ్ శాంతి ప్రియ, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు సంఘం వెంకట పుల్లయ్య, ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి



హెచ్.వెంకటేశ్వరరావు, సరస్వతి విగ్రహ దాత సరంజన్ కుమార్ అగ్రవాల్, బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.సీతారాం, కళాశాలలోని అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను, పూర్వ విద్యార్థులను, విగ్రహ ఏర్పాటుకు సహకరించి, ఆర్థిక సాయం అందించిన వారిని ఘనంగా సన్మానించారు.







**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## కొత్వాల దంపతులను సన్మానించిన తెలంగాణ విద్యుత్ ఎస్సి అండ్ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త:**




కొత్తగూడెం మున్సిపల్కార్పొరేషన్ ఎన్నికల్లో 46వ డివిజన్ నుండి కాంగ్రెస్ పార్టీ తరఫున కార్పొరేటర్గా ఎన్నికైన రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి కొత్వాల విమలాదేవి ని తెలంగాణ విద్యుత్ ఎస్ సి ఎస్ టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (నెం: 202/10000) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు గుర్రం వెంకటరత్నం, జనరల్ సెక్రటరీ దండోరా శ్రీను, హెచ్ మధు, కొత్తపల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా లో డైరెక్టర్ పర్యటన...

**- వెంకటేష్ ఖని కోల్ మైన్స్ పనుల పరిశీలన...**

రుద్రంపూర్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:సింగరేణి సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్ ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు శుక్రవారం సాయంత్రం కొత్తగూడెం ఏరియాలో పర్యటించారు. వెంకటేష్ ఖని కోల్ మైన్స్ లో జరుగుతున్న మట్టి తొలగింపు పనులను సమీక్షి ంచారు. అనంతరం వికే సిఎం లోని బొగ్గు ఉత్పత్తి కి సంబందించిన సర్వే మ్యాప్ లను సంబంధిత అధికారులతో పరిశీలించి మట్టి తొలగింపు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత సింగరేణి అధికారులకు, కాంట్రాక్టర్ కు ఆదేశించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రోజు వారి బొగ్గు ఉత్పత్తి , రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను వికే సిఎం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎంవీ నరసింహారావు గారిని అడిగి తెలుసుకున్నారు. తరువాత డైరెక్టర్ మాట్లాడుతూ... నూతనంగా అనుమతులు వచ్చిన వికేఓసిబొగ్గు ఉత్పత్తి ప్రారంభ పనులను ఆలస్యం చేయకూడదని, ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో పూర్తి చేయాలని అలాగే అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించి రవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని, అలాగే బొగ్గు నాణ్యత సామర్థ్యం పెంచేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచనలను సలహాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తో పాటు జిఎం ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ దేవేందర్, కొత్తగూడెం ఏరియా ఎస్ ఓ టు జిఎం జి వి కోటి రెడ్డి, వికే సిఎం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎంవి నరసింహారావు, మేనేజర్ రామచంద్ర మురళీ, సెక్యూరిటీ అధికారి యూ.అభిలాష్ ఇతర సంబంధిత అధికారులు, సర్వే సిబ్బంది సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.



# ఐహెచ్ఎఫ్ఎంఎస్ నుండి తొలగించాలి

**- ప్రభుత్వ గుర్తింపు ఉండే జి.ఓ అమలు చేయాలి**
**- ప్రభుత్వ ఆసుపత్రి ఔట్ సోర్సింగ్ కార్మికుల డిమాండ్**
**- ఎమ్మెల్సీ అంజి రెడ్డిని కలిసిన ఎస్‌పిఎస్ బృందం**

**ఖమ్మం వైద్య విభాగం,ఫిబ్రవరి20(ప్రభాతవార్త):**



తెలంగాణ రాష్ట్రం లో అన్ని ప్రభుత్వ హాస్పిటల్,ప్రభుత్వ మెడికల్ కాలేజీ నందు పనిచేస్తున్న శానిటేషన్,పేషెంట్ కేర్,సెక్యూరిటీ,సూపర్వైజర్ వ్యవస్థను ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందేలా ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ ని ఇంటిగ్రేడ్ ఫైనాన్స్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం(ఐ ఎఫ్ ఏం ఐ ఎస్) ద్వారా 17800 మంది కార్మికులను కూడా ఇంటిగ్రేడ్ హెల్త్ ఫైనాన్స్ మేనేజ్మెంట్ సిస్టం నుండి తొలగించి ప్రభుత్వం ద్వారానే గుర్తింపు పొందెల జి.ఓ నీ ఏర్పాటు చేయాలని శానిటేషన్,పేషెంట్ కేర్, సెక్యూరిటీ,సూపర్వైజర్ మెడికల్ హెల్త్ వర్కర్స్ ( ఎస్ పి ఎస్ )అసోసియేషన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు కుర్రి సైదయ్య కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ లో ఎమ్మెల్సీ అంజి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఈ నెల 26 నుండి మొదలవుతున్న అసెంబ్లీ సమావేశాలు, శాసనమండలి సమావేశాల నందు వారి సమస్యను వినిపించాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించి వారి సమస్యలు ప్రభుత్వాలు మీ కార్మికుల పక్షాన ఏమాత్రం పట్టింపు లేని విధంగా ఉన్నదని అన్నరాన్నారు.తన వంతుగా కార్మికుల పక్షాన మాట్లాడి మీకు న్యాయం జరిగేలా చేస్తాను అని అన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో.. రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నరేష్, కోశాధికారి శ్రీనివాస్ శానిటేషన్,పేషంట్ కేర్, సెక్యూరిటీ,సూపర్వైజర్ మెడికల్, హెల్త్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అనిల్ కుమార్ రాష్ట్ర కమిటీ సహాయ కార్యదర్శి గొర్రె నాగరాజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుల ఈదునూరి అనిల్ కుమార్ తదితరులు వివిధ జిల్లాల నుండి సభ్యులు పాల్గొన్నారు.

## వ్యాధుల నివారణలో ముందస్తుగా గుర్తించడమే కీలకం

**- జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చందు నాయక్**

**ఖమ్మం వైద్య విభాగం, ఫిబ్రవరి 20(ప్రభాతవార్త):**



వ్యాధుల నివారణలో ముందస్తుగా గుర్తించడమే కీలకమని జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చందు నాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక ఐ.డి.ఓ.సి. కాంప్లెక్స్ లోని ప్రేరణ సమావేశ మందిరలో ఐ.సీ.ఎం.ఆర్. టీమ్, చెన్నై ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాన్‌కమ్యూనికబుల్ డిసీజ్ (ఎన్ సి డి) ఇంటిగ్రేటెడ్ మేనేజ్‌మెంట్ అండ్ క్వాలిటీ ఇంప్రూవ్‌మెంట్ (ఐ ఎం క్యూవ్ ఐ ) ప్రాజెక్ట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్ సి డి కేసులపై సరైన లైన్ లిస్ట్ నిర్వహణ మరియు ఎర్లీ డిటెక్షన్ అత్యంత అవసరమని తెలిపారు. ఇది మూడు సంవత్సరాల ప్రాజెక్ట్‌గా అమలవుతూ, క్వాలిటేటివ్ సర్వీసెస్ అందించడానికి ఎంతో ప్రభావవంతంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రాజెక్ట్ అమలులో ప్రతి ఆరోగ్య సిబ్బంది చురుకుగా పాల్గొని సమర్థవంతమైన సేవలు అందించాలని సూచించారు.క్రమబద్ధమైన, నాణ్యత, కేంద్రీకృత శిక్షణ ద్వారా ప్రధాన అసంక్రమిత వ్యాధులైన హృదయ సంబంధ వ్యాధులు, క్యాన్సర్, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు, మధుమేహంను గుర్తించడానికి, నివారించడానికి, నిర్వహించడానికి ఆరోగ్య సంరక్షణ ప్రదాతల సామర్థ్యాన్ని పెంచడంపై దృష్టి పెడుతుంది. ఇంటిగ్రేటెడ్ అప్రోచ్, నాణ్యత మెరుగుదల, ప్రామాణిక ప్రోటోకాల్‌ల ద్వారా రోగి సంరక్షణను మెరుగుపరచడం, ప్రమాద కారకాలను తగ్గించడం, సేవల సామర్థ్యాన్ని పెంచడం లక్ష్యాలుగా పెట్టుకోవాలని, మెడికల్ ఆఫీసర్లకు,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లకు ,ఎ.ఎన్.ఎం.లకు, ఆశ కార్యకర్తలకు కూడా శిక్షణ అందిస్తామని అన్నారు.ఈ ప్రాజెక్టు ద్వారా ఎన్.సి.డి. వ్యాధుల వల్ల అకాల మరణాలను మూడింట ఒక వంతు తగ్గించడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో హెచ్.ఈ.ఈ.ఓ. రవికుమార్,ప్రాజెక్ట్ రీసెర్చ్ సైంటిస్ట్ (నాన్ మెడికల్) జి. అనసూయ, ప్రాజెక్ట్ కన్సల్టెంట్ రోహిత్ జాంగ్రా,డాక్టర్ వాతీ మధురోదనన్,ప్రాజెక్ట్ సైంటిస్టు ఎల్.స్వాతి, క్వాలిటీ సూపర్వైజర్ డా.ఎం.ఎస్. నీతు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ కెరటం సిరిపురం యాదయ్య

**- తెలంగాణ చైతన్య వేదిక కన్వీనర్ ములక సురేష్**

**ఖమ్మం ఫిబ్రవరి ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**



ప్రత్యేక తెలంగాణ ఆకాంక్ష కోసం భగభగమండే మంటలను ఓర్చుకుంటూ జై తెలంగాణ అంటూ నినాదాలు చేస్తూ స్వయం పరిపాలన,ఆత్మగౌరవం,స్వరాష్ట్రం కోసం ప్రాణాలను తృణప్రాయంగా వదిలి తెలంగాణ ఉద్యమంలో కెరటంలా ఎగిసి పడిన అమరవీరుడు సిరిపురం యాదయ్య అని తెలంగాణ చైతన్య వేదిక కన్వీనర్ ములక సురేష్ అన్నారు. సిరిపురపు యాదయ్య 16వ వర్థంతి సందర్భంగా శుక్రవారం స్థానిక అమరవీరుల స్తూపం వద్ద యాదయ్య వర్ధంతిని వేదిక ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ములక సురేష్ మాట్లాడుతూ.. ఉద్యమం జోరుగా సాగుతున్న రోజులలో,నాలుగున్నర కోట్ల ప్రజలు ఏకధాటిగా ఉద్యమిస్తున్న సమయంలో ,ప్రభుత్వం అణచివేతలకు పాల్పడుతున్న తరుణాన ఈ పరిణామాలను చూసి తట్టుకోలేక యాదయ్య ఏదో ఒకటి చేయాలని తలచి 2010 ఫిబ్రవరి 20న ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులు చలో అసెంబ్లీ పిలుపునివ్వగా పోలీసులు తీవ్ర నిర్బంధాన్ని, అణిచివేతను కొనసాగిస్తున్న తరుణంలో యాదయ్య ఉస్మానియా యూనివర్సిటీ గేట్ వద్ద పెట్రోల్ బంటిపైన పోసుకొని నిప్పంటించుకుని ఆత్మబలిదానం చేసుకున్నాడని ఈ పరిణామంతో యావత్ తెలంగాణ ఒక్కసారిగా ఎగిసిపడి ఉద్యమం తారస్థాయికి చేరుకుందని అన్నారు.సామాజిక ,ప్రజాస్వామ్య తెలంగాణ సాధన యాదయ్యకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సత్యనారాయణ దశరథ రామ్ భాస్కర్ కాసా నాగేశ్వరరావు వెంకట్ పమ్మి రవి లింగమూర్తి రామారావు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## హాల్ టికెట్ లో తప్పులు ఉంటే వెంటనే సంప్రదించండి: డిఐఈఓ రవి బాబు

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**



ఇంటర్మీడియట్ పరీక్షలు ఈ నెల 25 నుండి మార్చ్ 18వ తేదీ వరకు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు డి ఐ ఇ ఓ కే. రవిబాబు తెలిపారు. శుక్రవారం చీఫ్ సూపెరింటెండెంట్స్, అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ కస్టోడియన్స్ కు కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ మీటింగ్ హాల్ లో జరిగిన పరీక్షల నిర్వహణ సమావేశమునకు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి హాజరయ్యి ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీ గ నిర్వహించాలని అన్ని కేంద్రాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలనీ సూచించారు. బందోబస్త్ ద్వారానే ప్రశ్నా పత్రాలు రవాణా చేయాలనీ, విద్యార్థులకు సరైన సౌకర్యాలను కల్పించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని దిశా నిర్దేశన చేసారు. ఈ పరీక్షలకు మొదటి సంవత్సరము 17,467, ద్వితీయ సంవత్సరము 17,721 మంది, మొత్తం 35,188 మంది విద్యార్థులు హాజరు అవుతున్నారని, 66 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి పరీక్షా నిర్వహణకు అన్ని సౌకర్యాలు కల్పించినట్టు డి ఐ ఇ ఓ తెలిపారు. ఇంటర్మీడియట్ బోర్డు అబ్సర్వర్ సి హెచ్. హేమ చంద్ర మాట్లాడుతూ.. పరీక్షా కేంద్రాలలో సెల్ ఫోన్స్ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించవద్దని, హాల్ టికెట్ లో ఎటువంటి తప్పులు ఉన్నా వెంటనే సంబంధిత డి ఐ ఇ ఓ ఆఫీస్ కు తెలియచేయాలని, విద్యార్థులు ఒత్తిడికి గుర్తి కాకుండా చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. ఈ సమావేశానికి హై పవర్ కమిటీ సభ్యులు ఎం. సింహాచలం, డెక్ సభ్యుల యెన్. విజయకుమారి, సయ్యద్ యూసఫ్ మ వేమా ప్రవీణ్ కుమార్ తదితరులు హాజరైయారు.




## యశోదలో విజయవంతంగా హైపోకలేమిక్ పీరియాడిక్ పెరాలాసిస్ చికిత్స

**- విలేకరుల సమావేశంలో కన్సల్టెంట్ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ సూరిశెట్టి భరత్ కుమార్**

**ఖమ్మం వైద్య విభాగం,ఫిబ్రవరి20(ప్రభాతవార్త):**




హైదరాబాద్ నగరం మలక్ పేట లోని యశోద హాస్పిటల్ లో అతికిష్టమైన హైపోకలేమిక్ పిరియాడిక్ పెరాలసిస్ కేసును విజయవంతంగా నిర్వహించామని కన్సల్టెంట్ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ సూరిశెట్టి భరత్ కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం వారు మాట్లాడుతూ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం ప్రాంతానికి చెందిన 33సం: శ్రీమతి మరముల్ల ప్రియాంక గత సంవత్సరం జూన్ 12న వాంతులు,విరేచనాలు వంటి లక్షణాలతో కండర బలహీనత వల్ల మలకపేటలో యశోదా హాస్పిటల్ లో చేరారని వెంటనే సమగ్ర రక్తపరీక్షలు , బయోకెమికల్ మూల్యాంకనం,బహుళ విభాగాల వైద్యుల పరిశీలన అనంతరం మొదట బయట హైవికలేమియా గా గుర్తించి అధునాతన చికిత్స కోసం అడ్మిట్ అయ్యారని పేర్కొన్నారు. ఆసుపత్రిలో చేరిన సమయంలో తీవ్రమైన పోటాషియం లోపం, శారీరక అస్థిరత గమనించామని అన్నారు. తీవ్రమైన ఎలక్ట్రోలైట్ అసమతుల్యతలు, ఆటోఇమ్యూన్ సంబంధిత మెటబాలిక్ వ్యాధులు సకాలంలో చికిత్స చేయకవిత ప్రాణాపాయ స్థితులకు దారితీసే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా హైపోకలోమిక్ పీరియాడిక్ ప్యారాలిసిస్ వంటి వ్యాధులు మూత్రపిండ సమస్యలు, ఆటోఇమ్యూన్ రుగ్మతలతో కలిసివస్తే నరాల వ్యవస్థపై తీవ్రమైన ప్రభావం చూపవచ్చు . ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ముందస్తు గుర్తింపు , సమగ్ర వైద్య మూల్యాంకనం,బహుళ విభాగాల సమన్వయంతో కూడిన చికిత్స అత్యంత అవసరమన్నారు . హైపోకలేమిక్ పీరియాడిక్ పెరాలిసిస్ మెరుగుదలలో ప్రైమరీ షోన్స్ సింద్రోమ్, డిస్టల్ రీనల్ ట్యూబ్యులర్ అసిడోసిస్,సెంట్రల్ ఫాంటైన్ మైలినోలిసిస్, కొత్తగా ప్రారంభమైన సిక్స్ హైపర్కలేమియా సరిచేయబడింది, రోగిని అత్యంత జాగ్రత్తతో పర్యవేక్షించే విభాగంలో ఉంచి,నియంత్రిత విధానంలో విటాషియం స్థాయిలను సరిచేయడం,ఎలక్ట్రోలైట్ సమతుల్యతను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ ఆకస్మిక మార్పులు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నామని అన్నారు.చికిత్సలో భాగంగా తీవ్రమైన హైపోకలేమియా నియంత్రితంగా సరిచేయడం , సీల్డ్స్ నియంత్రణకు యాంటీ ఎపిలెప్టిక్ మందులు,రీనల్ ట్యూబ్యులర్ ఆసిడోసిస్ కు తగిన చికిత్స ప్రైమరీ షోన్స్ సింద్రోమ్కు ఇమ్యూనోథెరపీ చికిత్స సమయంలో వచ్చిన హైపర్కలేమియాను వెంటనే గుర్తించి సరిచేయడం , న్యూరాలజీ , నెఫ్రాలజీ , రుమటాలజీ , క్రిటికల్ కేర్ , జనరల్ మెడిసిన్ తదితర విభాగాల వైద్యులు సమన్వయంతో చికిత్స అందించమని తెలిపారు.క్రమంగా రోగిలో కండర బలం మెరుగుపడి, ఎలక్ట్రోలైట్ స్థాయిలు సాధారణ స్థాయికి చేరి 18/06/2025న రోగిని స్థిర స్థితిలో డిశ్చార్జ్ చేసి , ఔషధాలు,ఆహార నియమాలు మరియు క్రమమైన ఫాలోఅప్ సూచనలు ఇచ్చాము.ఈ కేసు యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మలకపేట లో అందుబాటులో ఉన్న అత్యాధునిక నిర్ధారణ సదుపాయాలు , అనుభవజ్ఞులైన నిపుణులతో 24 గంటల క్రిటికల్ కేర్ సేవల సామర్థ్యాన్ని మరోసారి చాటిచెప్పిందని అన్నారు.


# ప్రజలకు నిజమైన సమాచారం చేరవేయాలి

- అభివృద్ధిలో యువత పాత్ర కీలకం

- పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ సోషల్ మీడియా, యూత్ కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభుతవార్త, ఫిబ్రవరి 20:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో సోషల్ మీడియా పాత్ర కీలకమని, యువత సోషల్ మీడియా వేదికలను సమర్థంగా వినియోగిస్తూ ప్రజలకు నిజమైన సమాచారం చేరవేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజాభవన్) నందు నిర్వహించిన పినపాక నియోజకవర్గ స్థాయి సోషల్ మీడియా, యువజన కాంగ్రెస్ ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా పార్టీ



విధివిధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, యువతను చైతన్యపరచడం ప్రజా సమస్యలపై సమయానుకూలంగా స్పందించడం పై యువజన శ్రేణులు ముందుండాలని అన్నారు.పినపాక నియోజకవర్గ అభివృద్ధికి యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లై డే డ్రై డేను పర్యవేక్షించిన డాక్టర్ పుల్లా రెడ్డి

**మణుగూరు, ప్రభుతవార్త, ఫిబ్రవరి 20:**

మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల అశోక్ నగర్ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఫ్రైడే డ్రై డే ను డాక్టర్ పుల్లా రెడ్డి ( పీ వో ఎన్ టీ ఈ పీ )సందర్శించి ఎస్సీ, ఎస్టీ బాయ్స్ హాస్టల్ లో పరిసరాలు పరిశుభ్రంగా లేవని, నీటి నిల్వలు ఉన్నాయని, నీటి నిల్వలు లేకుండా చేసుకోవాలని, దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలని ,దోమ తెరలు ఉపయోగించాలని సూచించారు. అనంతరం హాస్టల్ లోని కిచెన్ రూం, స్టాక్ రూమ్ పరిశీలించి తగు సూచనలు చేశారు. ఆశా కార్యకర్తల సర్వేను పరిశీలించి తగు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో



డా.సునీల్, జానకి, రాంప్రసాద్, సుమ,విజయ తదితరులు పాల్గొన్నారు.

# పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన బీటీపీఎస్ కాంట్రాక్టర్లు

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20:**

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మణుగూరు లో భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బీ టీ పీ ఎస్ )లో పనిచేస్తున్న స్థానిక కాంట్రాక్టర్లు కలిసి తమ సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేసినట్లు శుక్రవారం తెలిపారు. గత 12 ఏళ్లుగా ప్లాంటు నిర్మాణ సమయం నుండి స్థానిక కాంట్రాక్టర్లు ఎంతో శ్రమించి స్కిల్డ్, అన్ స్కిల్డ్ పనులు చేస్తూ స్థానిక యువతకు ఉపాధి కల్పిస్తున్నామని అయితే ఇటీవల కాలంలో స్థానికేతర (నాన్ లోకల్ ) కాంట్రాక్టర్ల జోక్యం పెరగడం వల్ల స్థానిక కాంట్రాక్టర్లు, కార్మికులు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని వారు వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం కాంట్రాక్టర్ల సమస్య పట్ల సానుకూలంగా స్పందించి స్థానికులకు న్యాయం చేయడమే తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని, బిటిపిఎస్ ప్లాంటులో



స్కిల్డ్, అన్‌స్కిల్డ్ పనుల్లో స్థానిక కాంట్రాక్టర్లకే ప్రాధాన్యత ఇచ్చేలా తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చినట్లు,స్థానిక యువతకు, కార్మికులకు అన్యాయం జరగనివ్వనని ఆయన స్పష్టమైన హామీ ఇచ్చినట్లు బీ టీ పీ ఎస్ లోకల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

# నీటి ఎద్దడి నివారణ సామాజిక బాధ్యత

**- సర్పంచ్ భూరెడ్డి స్వాతి అసాంఘిక**

**కార్యకలాపాలకు పాల్పడొద్దు: సిఐజి అశోక్ రెడ్డి**

**అశ్వాపురం, ప్రభాతవార్త ఫిబ్రవరి 20:**

రామచంద్రాపురం గ్రామంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ భూరెడ్డి స్వాతి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి పాల్గొన్నారు. సర్పంచ్ హాజరైన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ వేసవిలో నీటి ఎద్దడి నివారణ సామాజిక బాధ్యత అని ప్రజలందరూ దానిని పాటించాలని,అవసరం మేరకు గ్రామ ప్రజలకు నీటిని అందిస్తున్నామని,నీటిని వృధా చేయకూడదని,గ్రామపంచాయతీ పాలకవర్గం మరియు గ్రామ ప్రజలు కలిసికట్టుగా ఉంటేనే గ్రామ అభివృద్ధి సాధ్యమని అన్నారు. అలాగే గ్రామ ప్రజల సౌకర్యాల కోసం నిరంతరం కష్టపడే మల్టీపర్పస్ వర్కర్లను ఎవరు ఉద్దేశపూర్వకంగా కించపరచవద్దని, అది చట్టరీత్యా నేరమని,వారు ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన సిఐ



అశోక్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని యువత పెడదారులు పట్టవద్దని, చెడు వ్యసనాలకు బానిస కావద్దని, ఏవైనా అసాంఘిక కార్యకలాపాలు ప్రజల దృష్టికి వస్తే తమకు నేరుగా తెలియజేయాలని,వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ పాలకవర్గ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి ఇబ్రహీం ఉప సర్పంచ్ పోడియం మల్లీశ్వరరావు, వార్డు మెంబర్లు మాదిరెడ్డి వెంకటరెడ్డి పగడాల స్వాతి పగడాల అశోక్ రెడ్డి వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకం

- ముగిసిన శిక్షణ తరగతులు

- సభ్యులకు సర్టిఫికెట్లను అందించిన ఎంపీడీవో ముత్యాలరావు

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20:**

గ్రామాల అభివృద్ధి, పారదర్శక పాలన లక్ష ్యంగా నిర్వహించిన వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం అశ్వాపురం మండలంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయము ఆవరణ లో విజయవంతంగా పూర్తైంది. ఈ శిక్షణలో పాల్గొన్న మొదటి బ్యాచ్ వార్డు సభ్యులకు ఎంపీడీవో ముత్యాలరావు సర్టిఫికెట్లు అందజేశారు.పంచాయతీరాజ్ వ్యవస్థలో వార్డు సభ్యుల పాత్ర, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, ప్రభుత్వ పథకాల అవగాహన, ప్రజా సమస్యల పరిష్కారంపై శిక్షణలో సమగ్రంగా మార్గనిర్దేశనం చేశారు. గ్రామ స్థాయిలో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవహారం, ప్రజలతో సమన్వయం వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి



సారించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో ముత్యాలరావు మాట్లాడుతూ,"వార్డు సభ్యులు గ్రామాభివృద్ధికి కీలక భాగస్వాములు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలి" అని సూచించారు.శిక్షణ పూర్తి చేసుకున్న సభ్యులు తమ బాధ్యతలను మరింత చురుకుగా నిర్వర్తిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుడిసిపద్మావతి,సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# విద్యార్థులకు అభినందనలు

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20:**



మణుగూరు ఏరియా జిఎం కార్యాలయంలో శుక్రవారం ఏరియా జీఎం దుర్గం రామచందర్ తన ఛాంబర్ లో సింగరేణి పాఠశాల భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు గైడ్స్ యూనిఫామ్స్ అందజేశారు. సింగరేణి పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న వై. యమున ఇటీవల నిర్వహించిన కుంగ్ ఫూ అండ్ ఉషు ఛాంపియన్షిప్ పోటీలలో రాష్ట్ర స్థాయిలో తృతీయ బహుమతి సాధించడం పట్ల ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో డిజిఎం (పర్సనల్) అండ్ పాఠశాల కరస్పాండెంట్ సలగల రమేష్,ప్రధానోపాధ్యాయురాలు ఆర్. కళ్యాణి, గైడ్ టీచర్ సరిత, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20:**



మణుగూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మణుగూరు సీఐ నాగబాబు విద్యార్థులకు వివిధ రకాల ఆర్థిక మోసాల గురించి వివరించి లోన్ యాప్ ,పీవోఎస్ యంత్రాల వద్ద, స్టాక్ మార్కెట్ పెట్టుబడి, ఏపీకే డౌన్‌లోడ్ మోసం మొదలైన తదితర మోసాలపై వాటిని ఎలా ఫిర్యాదు చేయాలి, ఎలా నివారించాలి మరియు తీసుకోవాల్సిన ఇతర జాగ్రత్తల గురించి సమగ్రంగా అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్థిక మోసాలలో పెద్దవారు ఎక్కువగా లక్ష ్యంగా మారుతున్నందున, సైబర్ నేరాలపై అవగాహన సందేశాన్ని స్పష్టంగా చేరవేయడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు తెలిపారు.

# మణుగూరు ఎంపీవోకు ఘన సన్మానం

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి20:** మణుగూరు మండలంలోని గుట్టమల్లారం గ్రామంలో రైతు వేదిక నందు శుక్రవారం పంచాయతీ వార్డు సభ్యుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో భాగంగా మణుగూరు ఎంపీవో వల్లాటి వెంకటేశ్వరరావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సమితి సింగారం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు సభ్యులు బర్మావత్ నరసింహారావు, ఎస్కే రహీం పాషా, బానోతు గణేష్, వాంకుడోత్ నాగేంద్ర బాబు, కొల్లపిన్ని మానస, ఇనగాల మంగతాయి, బిరుదురాజు శ్రీదేవి, కరిష్మా , ఎదలపల్లి శారద, మూడ్ తిరుమల, బోడ బిరమ్మ తదితరులు పాల్గొన్నారు.



# పుష్కర ఘాట్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

రామచంద్రాపురం ఘాట్‌ను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్.





**వెంకటాపురం ప్రభాత వార్త,** వచ్చే ఏడాది జరగనున్న గోదావరి నది పుష్కరాల సందర్భంగా జిల్లా అధికార యంత్రాంగం ముందస్తు ప్రణాళికలతో గోదావరి పరివాహక ప్రాంతాలలో పుష్కర ఘాట్ల అభివృద్ధికి ముందడుగు వేస్తోంది. ఈ క్రమంలో వెంకటాపురం మండల పరిధిలోని రామ చంద్రాపురం పుష్కర ఘాట్‌ను ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్, జిల్లా అభివృద్ధి అధికారి శుక్రవారం పరిశీలించారు. స్థానిక సర్పంచ్, గ్రామ ప్రజలు, పలు శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్అండ్‌బీ రహదారి నుంచి పుష్కర ఘాట్ వరకు సీసీ రోడ్డు నిర్మాణం, విద్యుత్ సరఫరా ఏర్పాటు వంటి అంశాలపై అధికారులు సమీక్షించారు. ఘాట్ వద్ద ఉన్న శివాలయానికి నిరంతర విద్యుత్ సరఫరా కల్పించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. అనంతరం స్థానిక సర్పంచ్ అడిషనల్ కలెక్టర్‌కు శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

తదనంతరం పాత్రాపురం గ్రామ పంచాయతీ రైతు వేదిక వద్ద నిర్వహించిన సమావేశంలో అడిషనల్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శనివారం నుంచి నిర్వహించే నూతన సర్పంచ్‌ల శిక్షణ తరగతులకు అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. పంచాయతీ అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని సూచించారు. నిధుల వినియోగంలో ఎలాంటి అవకతవకలు జరిగినా ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఎండాకాలం నేపథ్యంలో నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పంచాయతీల్లో ఏ సమస్య ఉన్నా వెంటనే సంబంధిత శాఖలకు తెలియజేయాలని కోరారు. పలు శాఖల అధికారులు నూతన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లతో మాట్లాడి తమ సంప్రదింపు నంబర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి, తహసీల్దార్, నూతన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, పలు శాఖల అధికారులు, ఏఈలు, డీఈలు, ఏఈవోలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# సమాజ సేవకు నేను సైతం..

**మానవతా దృక్పథంతో 25వ మెగా కంటి వైద్య శిబిరం నిర్వహణ.**

**విజయవంతమైన మెగా కంటి వైద్య శిబిరం.**

## పదవులుకన్నా ప్రజాసేవే ముఖ్యమంటున్న భూక్య జంపన్న







**ములుగు ప్రభాత వార్త** సమాజ సేవకు నేను సైతం అంటూ.. భూక్య జంపన్న మానవతా దృక్పథంతో 25 మెగా కంటి వైద్య శిబిరాలు ఇప్పటివరకు నిర్వహించారు. పదవుల కన్నా ప్రజాసేవ ముఖ్యమంటూ అదే నినాదాన్ని ఆచరణలో చూపిస్తున్న బీఆర్ఎస్ ములుగు జిల్లా యువ నాయకుడు భూక్య జంపన్న మరోసారి తన సేవా కార్యక్రమాలతో ముందుకొచ్చారు. ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన 25వ ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ఘనవిజయం సాధించింది. ములుగు జిల్లా వివిధ మండలాల గ్రామాల నుంచి 240 మందికి పైగా ప్రజలు శిబిరానికి హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో 38 మందికి కంటి లోపాలు ఉన్నట్లు వైద్యులు గుర్తించి శస్త్రచికిత్స కోసం హైదరాబాద్‌లోని శంకర నేత్రాలయకు ప్రత్యేక బస్సు ద్వారా పంపించారు. ములుగు ఎస్‌బీఐ రోడ్డులోని జంపన్న కార్యాలయంలో నిర్వహించిన ఈ శిబిరంలో బీపీ, షుగర్ తదితర ప్రాథమిక పరీక్షలు కూడా ఉచితంగా నిర్వహించారు. ఖరీదైన శస్త్రచికిత్సలు చేయించుకోలేని వృద్ధులు, దూరప్రాంత గిరిజనులు, గ్రామీణ ప్రజలకు స్థానికంగానే పరీక్షలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. కంటి లోపం ఉన్నవారికి ఉచిత కళ్లజోడులు కూడా అందజేశారు. నిరుపేదలకి అండగా ఉండాలనే సంకల్పబలం."సర్వేంద్రియానం నయనం ప్రధానం" అన్న నానుడిని సార్థకం చేస్తూ కంటి వెలుగు కోల్పోతున్న నిరుపేదలకు అండగా నిలవాలనే సంకల్పంతో ఇప్పటివరకు 25 సార్లు మెగా కంటి వైద్య శిబిరాలు నిర్వహించడం జిల్లాలో చర్చనీయాంశమైంది. ఇప్పటికే వందలాది మంది లబ్ధిదారులు ఈ శిబిరాల ద్వారా చికిత్స పొందినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సేవా కార్యక్రమాలకు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేపట్టిన "కంటి వెలుగు" కార్యక్రమం స్ఫూర్తిగా నిలిచిందని జంపన్న పేర్కొన్నారు. అంధత్వ రహిత సమాజం లక్ష్యంగా ప్రతి ఒక్కరికీ కంటి వెలుగు అందించడమే తమ సంకల్పమని తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరంతో లబ్ధిదారుల ఆనందం."డబ్బుల్లేక ఇంతకాలం చికిత్స చేయించుకోలేక పోయాం. ఇప్పుడు మా జిల్లాలోనే పరీక్షలు చేసి ఆపరేషన్ కూడా ఉచితంగా చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది," అని పలువురు వృద్ధులు ఆనందం వ్యక్తం చేశారు. పదవుల కోసం కాకుండా ప్రజల కోసం పని చేసే నాయకత్వం అరుదుగా కనిపిస్తున్న ఈ రోజుల్లో భూక్య జంపన్న సేవా తపన ములుగు జిల్లాలో ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెడుతోంది. ఆయన చేపడుతున్న ఈ కార్యక్రమాలు మరింత విస్తరించి మరెందరో నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## సమ్మయ్య కుటుంబానికి అండగా ఉంటాం



**గోవిందరావుపేట ప్రభాతవార్త** సమ్మయ్య కుటుంబానికి అండగా ఉండి ఆదుకుంటామని, చల్వాయి సర్పంచ్ మేకల రాధా సుదర్శన్ అన్నారు. శుక్రవారం మండలంలోని చల్వాయి గ్రామానికి చెందిన అనిరెడ్డి సమ్మయ్య తల్లి మణెమ్మ దశ దిన ఖర్మ కూ సర్పంచ్ హాజరై సమ్మయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి మన్నెమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గనపాక సధాకర్, చల్వాయి గ్రామ కార్యదర్శి రాజశేఖర్ , సోమలగడ్డ కార్యదర్శి శ్రీధర్ , కార్యదర్శి చుంచ భారతి , మరియు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు

# ఇల్లెందు వార్త

## ఐటీసీ బంధన్ ఆధ్వర్యంలో స్వయం ఉపాధి కిట్లు పంపిణీ

**అశ్వాపురం, ప్రభాతవార్త ఫిబ్రవరి 20:**




మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో శుక్రవారం ఐ టి సి బంధన్ సంస్థ వారి ఆధ్వర్యంలో మహిళా ఆధారిత కుటుంబాలకు స్వయం ఉపాధి కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలకు ఫ్యాన్సీ, కిరాణా, హోటల్ బట్టల వ్యాపారం, కూరగాయల బండ్లు, పండ్ల వ్యాపారం, కుట్టు మిషన్ వంటి సంబంధిత సరుకులు మరియు కిట్లు ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మొండికుంట సర్పంచ్ మర్రి సంధ్య ఐటిసి ఆఫీసర్ గీత ప్రవళిక, బంధన్ ఏసి ఉత్తమ్ మర్జిట్, మేనేజర్ వెంకటేశ్వర్లు, నాగేంద్రబాబు, పంచాయతీ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్, సుభాని, దేవరపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు...



**చంద్రుగొండ ప్రభాతవార్త :**

నేడు సంత్ శ్రీ శ్రీ శ్రీ సేవలాల్ మహరాజ్ జయంతి వేడుకలను మండలంలోని పోకల గూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించినట్లు సేవాలాల్ ఉత్సవ కమిటీ సభ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పోకలగూడెం గ్రామంలో నేడు ఉదయం ఎనిమిది గంటలకు సేవాలాల్ మహరాజ్ జయంతి పురస్కరించుకొని భోగ్ బండరో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి గిరిజన జాతి కుల పెద్దలు అదేవిధంగా గిరిజన సాధువులు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లువారు తెలిపారు ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు... అదేవిధంగా మండలంలో ఉన్న గిరిజన సర్పంచులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు..

## హనుమకొండలో చీఫ్ మినిస్టర్స్ కప్-2025 ఎడిషన్-2 ప్రారంభం.

**ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే,ఎంపీ..**

**ప్రభాతవార్త సుబేదారి:** రూరల్ టు గ్లోబల్ – క్రాఫ్టింగ్ ఛాంపియన్స్" నినాదంతో నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్స్ కప్–2025 (ఎడిషన్–2) క్రీడోత్సవాన్ని హనుమకొండలోని రివిళీ గ్రౌండ్‌లో ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు మరియు పార్లమెంట్ సభ్యులు శ్రీమతి కడియం కావ్య గారు ,జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరీష్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడాకారులను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రీడోత్సవాలను నిర్వహిస్తోందన్నారు. యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను చాటాలని పిలుపునిచ్చారు. క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయని పేర్కొంటూ, గ్రామీణ ప్రాంతాల నుంచి మరిన్ని ప్రతిభావంతులు రాష్ట్రానికి, దేశానికి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. యువత క్రీడల్లో రాణించేందుకు ప్రభుత్వం అవసరమైన ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు. క్రీడలను కెరీర్‌గా ఎంచుకునే వారికి ఈ వేదిక దోహద పడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి అశోక్, ఏసీపీ నర్సింగరావు, సారంగపాణి, ప్రభాకర్ రెడ్డి, క్రీడాకారులు, కోచ్‌లు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అధికారులు పాల్గొన్నారు.

# రైతు భరోసా ఎక్కడ !!?

**ఆలస్యం అవుతున్న పెట్టుబడి సాయం**

**రైతాంగం ఎదురుచూపులు**

**దమ్మపేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:**
రైతు భరోసా నిధుల కోసం దమ్మపేట మండల రైతాంగం ఎదురుచూస్తుంది. ఏటావానాకాలం, యాసంగి పంట పెట్టుబడికి అందించే నిధులు ప్రతి సీజన్‌లోనూఆలస్యం అవుతూ ఉన్నాయి. ఇటీవల రాష్ట్రంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల బహిరంగ సభల్లో స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలు ముగియగానే రైతు భరోసా నిధులు ఇస్తామని ప్రకటించారు. కాని ఎన్నికలు పూర్తయ్యాయి పాలకవర్గాల సైతం కొలువ తీరాయి. అయినా ముఖ్యమంత్రి ప్రకటన మేరకు ఇంతవరకు రైతుల ఖాతాలో నిధులు జమకాలేదు. రైతులకు ఖాతాల్లో ప్రభుత్వం రైతు భరోసా జమ చేయనుందని రెండు రోజులుగా ప్రచారం జరుగుతున్న దీనిపై స్పష్టమైన ప్రకటన ప్రభుత్వం నుండి రాలేదు. దీంతో రైతు భరోసా నిధుల కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పేరుతో ఎకరానికి రూ.5వేల చొప్పున రెండు విడతల్లో అందించింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎకరానికి రూ.15వేలు రెండుసార్లు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది.

అయితే ఆర్థిక ఇబ్బందులతో ఈ నిధులను ప్రతిఏటా పెంచుతామని మొదటగా ఎకరానికి రూ.6వేలుగా రెండు విడతల్లో రూ.12 వేలను రైతులు ఖాతాలో జమ చేస్తామని చెప్పి గత యాసంగిలో రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసింది. ఆ సమయంలో 10ఎకరాల పైబడి ఉన్న రైతుల ఖాతాలో డబ్బులు చేయలేదు. ఈ విషయంపై వివిధ కారణాలతో పది ఎకరాల లోపం ఉన్న రైతులను కొందరికి పథకం కింద నిధులు జమకాలేదు. ఈ వానాకాలం సీజన్ లో పంటలను సాగు చేసిన ప్రతి రైతును ఈ పథకాన్ని వర్తింప చేయగా కొంతమేర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది.

అయితే రాష్ట్రంలో వరసగా ఎన్నికలు జరుగుతున్నాయి. మొదటగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగక ఇటీవల మున్సిపల్ ఎన్నికలు పూర్తయ్యాయి. త్వరలోనే ఎంపీటీసీ జడ్పీటిసి ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉంది. ఈ నేపథ్యంలో గ్రామీణప్రాంతాల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత రాకుండా ఉండేందుకు గాను ఈ యాసంగి సీజన్‌లో ఇవ్వాల్సిన రైతు భరోసా నిధులు విడిచే విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తుంది. ప్రారంభమై రెండు నెలలు దాటిన నిధులు విడుదలలో జాప్యం తప్పలేదు అయితే గతంలో మాదిరిగానే డిజిటల్ సర్వే చేసి పంటలు సాగు చేస్తున్న రైతులకే కాకుండా జిల్లాలో ఉన్న ప్రతి రైతుకు నిధులు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. ఏది ఏమైనా రైతులు పెట్టుబడి సాయం కోసం ఎదురుచూపులు తప్పడం లేదు.




## పల్లెలపై సైబర్ పంజా

## పెట్టుబడుల పేరుతో రూ: 26 లక్షల స్వాహా

**దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**
:పెట్టుబడి పేరుతో పల్లెలపై సైబర్ నేరగాళ్ల పంజా విసిరిన సంఘటన మండల పరిధిలోని చీపురుగూడెం, కొత్తూరు గ్రామాల్లో చోటుచేసుకుంది. మోసపోయామని గ్రహించిన బాధితులు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు తెలిపిన వివరాలు దమ్మపేట మండలం పాత చీపురుగూడెం, కొత్తూరు గ్రామాలకు చెందిన కొందరు వ్యక్తులు వ్యాపారం లో పెట్టుబడి తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయని ఆశ చూపి బాధితుల ఫోన్లకు వివిధ రకాల లింకులు పెట్టి రూ:26 లక్షలు కాజేశారన్నారు. మోసపోయామని గ్రహించిన బాధితులు పోలీసులను ఆశ్రయించారని తెలిపారు. సైబర్ పోర్టల్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందన్నారు. సైబర్ నేరగాళ్ల పల్లెల్లో ఉన్న అమాయకులను మోసం చేస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వాట్సప్ లో పంపిన ఏపీకే ఫైల్ క్లిక్ చేయకూడదన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయని, తక్కువ కాలంలో ఎక్కువ నగదు సంపాదించొచ్చని అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్ల బారిన పడొద్దని సీఐ నాగరాజు, దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి ప్రజలను హెచ్చరించారు.

## నూతన పాలకవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే



**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:**
అశ్వారావుపేట మున్సిపాలిటీ నూతన పాలకవర్గం అధికారికంగా శుక్రవారం పదవీబాధ్యతలు స్వీకరించిన పాలకవర్గాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణఅభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన బాధ్యత ఎంతో ఉన్నతమైందని ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం, పట్టణ అభివృద్ధికి కట్టుబడి పని చేయడం ప్రతి ప్రజాప్రతినిధి కర్తవ్యం అని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధికార్యక్రమాలు ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేయాలని సూచించారు.మున్సిపల్ కమిషనర్ నాగరాజు పర్యవేక్షణలో చైర్మన్‌గా జూపల్లి శశికళ, వైస్ చైర్మన్‌గా జూపల్లి రమేష్‌తో పాటు కౌన్సిలర్‌లు అధికారికంగా బాధ్యతలుస్వీకరించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పారదర్శకంగా బాధ్యతాయుతంగా సేవ చేయాలని ఎమ్మెల్యే నూతన పాలకవర్గానికి సూచించారు.

## పదవ తరగతి ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్

**కారేపల్లి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**
పదవ తరగతి పరీక్షలకు సంబంధించి ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు సంబంధించి ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్ ప్రారంభమైందని మండల విద్యాశాఖ అధికారి జయరాజ్ తెలిపారు. కారేపల్లి లో శుక్రవారం మాట్లాడుతూసింగరేణి మండలం లో గల గవర్నమెంట్ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలల పదవ తరగతి ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్ కొరకు రెండు టీంలను నియమించారన్నారు. తేజావత్ శారద జడ్పీహెచ్ఎస్ కోమట్ల గూడెం ఎం వేణుమాధవరావు లు జడ్పీహెచ్ఎస్ బాజు మల్లాయిగూడెం ఈ రెండు టీములు పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల యొక్క నోట్ పుస్తకాలను పరిశీలించి మార్కులను ఇంటర్నల్ మార్కులు గా ధ్రువీకరిస్తారు. అన్నారు. ఈ కార్యక్రమం శనివారం కూడా కొన్ని పాఠశాలలో నిర్వహిస్తారని పేర్కొన్నారు.



## సర్టిఫికేట్ల విషయంతో నిర్లక్ష్యం వహించొద్దు

## సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్



**తల్లాడ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**
భూ భారతి దరఖాస్తులు, సాదా బైనామాలు, కళ్యాణలక్ష్మి సర్టిఫికేట్ల విషయంతో నిర్లక్ష్యం వహించొద్దని కల్లూరు డివిజనల్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్‌తో పాటు సిబ్బందితో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ రైతులు పెట్టుకున్న దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని, రేషన్ కార్డులు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ దరఖాస్తులను కూడా త్వరితగతిన ప్రతిపాదనలు పంపాలని విచారించి త్వరితగతిన రెవెన్యూ డివిజన్‌కు ప్రతిపాదనలు పంపాలని సబ్ కలెక్టర్ కోరారు. అలాగే స్లాట్ బుక్ చేసుకున్నవారు కూడా అనుకున్న సమయానికి హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ టి. కరుణాకర్‌రెడ్డి, డిటి, గిర్దావర్ ఖాజా మొయినుద్దీన్, జీపిఒలు, ఎస్ఒ పాల్గొన్నారు.

**నిన్న ఎందుకు రాలేదు...**
గురువారం స్లాట్ బుక్ చేసుకుని ఇవాళ ఎందుకు వచ్చారని సబ్ కలెక్టర్ వెంగన్నపేటకు చెందిన కళ్యాణపు శ్రీనివాసరావును ప్రశ్నించగా నిన్న అనారోగ్య కారణం వలన రాలేకపోయానని ఇందులో అధికారుల తప్పు లేదని, దానికి తామే బాధ్యులమని సబ్ కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కార్యాలయానికి వచ్చిన వారిని సబ్ కలెక్టర్ ప్రశ్నించారు.

## తహశీల్దార్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ సమీక్ష

భూ భారతి దరఖాస్తులు, సాదా బైనామాలు, కళ్యాణలక్ష్మి సర్టిఫికేట్ల విషయంతో నిర్లక్ష్యం వహించొద్దని కల్లూరు డివిజనల్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్‌తో పాటు సిబ్బందితో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ రైతులు పెట్టుకున్న దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని, రేషన్ కార్డులు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ దరఖాస్తులను కూడా త్వరితగతిన ప్రతిపాదనలు పంపాలని విచారించి త్వరితగతిన రెవెన్యూ డివిజన్‌కు ప్రతిపాదనలు పంపాలని సబ్ కలెక్టర్ కోరారు. అలాగే స్లాట్ బుక్ చేసుకున్నవారు కూడా అనుకున్న సమయానికి హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ టి. కరుణాకర్‌రెడ్డి, డిటి, గిర్దావర్ ఖాజా మొయినుద్దీన్, జీపిఒలు, సీనియర్ అసిస్టెంట్ స్టాలిన్, ఎస్ఒ మధు పాల్గొన్నారు.

## రాఘవరావుని పరామర్శించిన మంత్రి తుమ్మల

**దమ్మపేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:**



హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న దమ్మపేట సహకార సంఘం మాజీ అధ్యక్షులు, నాచారం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు ఎల్లిన రాఘవరావుని మంత్రితుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న రాఘవరావుని పరామర్శించిన తుమ్మల ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. తుమ్మల వెంట రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రమేష్ రెడ్డి ఉన్నారు.

## పట్టుదలతో ప్రయత్నిస్తే విజయం సాధ్యం: ఎమ్మెల్యే జారె



**అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:**
పట్టుదలతో ప్రయత్నిస్తే ఏ రంగంలో అయినా విజయం సాధ్యమని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన పాఠశాల స్థాయి క్రీడా పోటీలలో పరుగుపందెంలో ప్రథమ స్థానం సాధించిన స్థానిక హైస్కూల్‌లో 8వ తరగతి విద్యార్థి కె నాగరంజిత్‌ను జారె శుక్రవారం అభినందించారు. వైకల్యం ఏ పనికి అడ్డుకాదని మనసులో నమ్మకం, క షి ఉంటే ఎలాంటి శిఖరాన్నైనా అధిరోహించవచ్చునని అన్నారు. అనంతరం సన్మానించారు.

# మేనేజ్మెంట్ కోటాలో తాను రాజకీయాల్లోకి రాలేదు

**ఎంతో కష్టపడి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగా**

**వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆసక్తికర వ్యాఖ్యలు**

వైరా టౌన్ ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త)

వైరా మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికల తర్వాత నుంచి మున్సిపాలిటీ పరిధిలోని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వర్గీయులు కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నారు. ఈ సమయంలో ఎమ్మెల్యే చేసిన ఆసక్తికర వార్తలు చర్చనీయాంశమయ్యాయి. వైరాలోని మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం చైర్మన్ గా కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ గా కట్ల సంతోష్ పదవి బాధ్యతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై చైర్మన్ కాపా చంద్రకళను దగ్గరుండి చైర్మన్ సీట్లో కూర్చోబెట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ వైరా పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రసంగించారు. తనను వైరా నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల రుణం తీర్చుకోలేనిదని చెప్పారు. తన ఎమ్మెల్యే పదవి శక్తిని వృధా కానివ్వకుండా రోజులో 18 గంటల



పాటు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. సర్కార్‌పై రెచ్చిపోయిన హరీష్ రావుతనకు, తన కుటుంబానికి ఎలాంటి వ్యాపారాలు లేవని పేర్కొన్నారు. తాను రాజకీయాలకు అతీతంగా పనిచేస్తున్నానని వివరించారు. తాను ఎవరిని ఇబ్బంది పెట్టలేదని పేర్కొన్నారు. తన గెలుపు కోసం కృషి చేసిన ఎవరిని మోసం చేయలేదని, మోసం చేయబోనని స్పష్టం చేశారు. తనకు వైరా ఎమ్మెల్యే సీటు వచ్చేందుకు కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కృషి చేశారని పేర్కొన్నారు. ఆ తర్వాత నాయకులు కార్యకర్తలు నియోజకవర్గ ప్రజల సహాయ సహకారాలతో గెలుపొందానని వివరించారు. తన గెలుపుకు కృషి చేసిన వారిని ఎప్పటికీ మర్చిపోనని పేర్కొన్నారు. తన పక్షాన శత్రువులకు కూడా నష్టం జరగదని వివరించారు. తన గెలుపుకు కృషి చేసిన వారిని గుండెల్లో పెట్టి చూసుకుంటానని స్పష్టం చేశారు. అయితే చైర్మన్ గా కాపా చంద్రకళ ఎన్నికైన తరువాత పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రధాన అనుచరుడు అయిన బొర్రా రాజశేఖర్ సతీమణి బొర్రా ఉమాదేవి విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కేసీఆర్ కంటే నియంతగా వ్యవహరించారని పేర్కొన్నారు. అప్పటి నుంచి ఆ వర్గం వారు కాంగ్రెస్ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. శుక్రవారం జరిగిన చైర్మన్ పదవి బాధ్యతలు కార్యక్రమానికి పొంగులేటి వర్గానికి చెందిన 1వ వార్డు కౌన్సిలర్ మోరు శ్రీకాంత్, 14వ వార్డు కౌన్సిలర్ దీరావత్ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. అయితే ఇదే వర్గానికి చెందిన 3వ వార్డు కౌన్సిలర్ బొర్రా ఉమాదేవి, 7వ వార్డు కౌన్సిలర్ పణితి సైదులు గైర్హాజరయ్యారు. అంతేకాకుండా ఈ కార్యక్రమానికి పొంగులేటి వర్గానికి చెందిన నాయకులు కార్యకర్తలు కూడా గైర్హాజరయ్యారు. ఈ సమయంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చేసిన వ్యాఖ్యలు చర్చనియాంశంగా మారాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, జిల్లా మాజీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, విత్తనాభివృద్ధి సంస్థ రాష్ట్ర మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, వైరా మున్సిపాలిటీ చైర్మన్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




## వైరా మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగస్వాములు అవుదాం

**బిఆర్ఎస్ కౌన్సిలర్ లు**

వైరా టౌన్ ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త)



వైరా మున్సిపాలిటీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవుదామని శుక్రవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన పదవీ బాధ్యతల స్వీకరణ సందర్భంగా వైరా మున్సిపల్ చైర్మన్ కాపా చంద్రకళను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ కాప చంద్రకళ మాట్లాడుతూ తమకు సహకరించాలని టిఆర్ఎస్ కౌవిస్టర్లు కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కట్టా స్వరూప రాణి, దొంత బోయిన వెంకటేశ్వర్లు, మాదినేని సునీత, చిలక చిన్న కోటయ్య, తిరుపతి శివకుమారి, కెన్నెర కృష్ణ, నల్లమోతు శైలజ, సీనియర్ నాయకులు వనమ విశ్వేశ్వర రావు, కట్టా కృష్ణార్జున రావ్, మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, నూకల ప్రసాద్, నూకల వాసు, అప్పం సురేష్, కారుకొండ బోస్, కొల్లా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న వైరా వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ప్రసంగం

వైరా టౌన్ ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త)

వైరా మున్సిపాలిటీ రెండవ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రసంగించిన వైరా వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ప్రసంగం సభికులను ఎంతగానో ఆకట్టుకుంది. సుదీర్ఘ కాలం పాటు కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన అనుభవం ఉన్న ఆయన. వైరాలో ఉన్న సమస్యలను, పరిష్కరించే మార్గాలను క్షుణ్ణంగా వివరించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాపై ప్రజలు ఎంతో నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించారని, వారి తగ్గట్లుగా నడుచుకుంటామని అన్నారు. ఏ సమస్య మా దృష్టికి వచ్చినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్తామని, అధికారులు కూడా వెంటనే వాటిని పరిష్కరించాలని సూచించారు. తనతోపాటు చైర్ పర్సన్ కాపా చంద్రకళ ఆర్థికంగా బాగానే ఉన్నామని, మున్సిపాలిటీలో అవినీతి రహిత పాలన అందిస్తామని పేర్కొన్నారు. ఒక్క పైసా కూడా మున్సిపాలిటీ నుండి తీసుకోబోమని, నిధులన్నీ ప్రజలకే ఖర్చు చేస్తామని సభలో ప్రసంగించారు. దీంతో స్టేజి మీద ఉన్న ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తో పాటు హాజరైన ప్రజలు ఒక్కసారిగా చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు. ఏది ఏమైనాప్పటికీ కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా, వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా కట్ల సంతోష్ ప్రసంగం అక్కడున్న ప్రతి ఒక్కరిని ఆలోచింపజేసే విధంగా ఉందని ప్రజలు చర్చించుకోవడం విశేషం.



## ఊట్కూర్ లో అదనపు ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు

**తొలగిపోయిన లో వోల్టేజీ సమస్య**

కామేపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం ఊటుకూరు గ్రామం లో అదనపు ట్రాన్స్ ఫార్మర్ ను శుక్రవారం ఏర్పాటు చేశారు. గత కొంతకాలంగా గ్రామస్తులు లో వోల్టేజ్ సమస్యతో ఇబ్బం దులు పడుతుండటంతో కొత్త లింగాట్రాన్స్ కో ఏఈ ఎన్. శ్రీనివాసులు ఆధ్వర్యం లో లైన్ ఇన్స్పెక్టర్ సుధా శ్రీనివాస్, లైన్మెన్ ముడిక శ్రీనివాస్, అసిస్టెంట్ లైన్మెన్ బి. నాగేశ్వరరావు, జూనియర్ లైన్మెన్ డి. నాగరాజు గ్రామంలోని నెహ్రూ సెంటర్ లో25 కెవిఏ లైటింగ్ అదనపు ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయడంతో లో వోల్టేజ్ సమస్య తొలగిపోయింది. దీంతో గ్రామస్తులు, వి ద్యుత్ వినియోగదారులు, రైతులు హర్షం వ్యక్తం చేశారు. ట్రాన్స్ కో అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## కామేపల్లి లో ఘనంగా సాయిబాబా మందిరం వార్షికోత్సవ వేడుకలు

కామేపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:



కామేపల్లి లో షిరిడి సాయిబాబా మందిరం 30వ, వార్షికోత్సవం శుక్రవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పంచామృత అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. భక్తులు స్వయంగా దర్శ నం చేసుకునీ మొక్కలు చెల్లించారు. అనంతరం ఆలయ కమిటీ నేతృత్వంలో సుమారు 1000 మందికి మహా అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎర్ర నాగార్జున రావు, నిర్వాహకులు మొండ్రు పుల్లయ్య గురు స్వామి, తేరాల నారాయణ రావు, మురళి, సర్పంచ్ అజ్మీర బుల్లి హరినాయక్, ఉపసర్పంచ్ అజ్మీర నాగమ ణి, అజ్మీర రాందాస్ నాయక్, నాగు బండి హనుమంతరావు, భూక్య శ్రీను నాయక్, మేదర శ్రీనివాస్, గునిగంటి వెంకట్, కోటగిరి రాము, కేశ గాని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్వరి భాను సఫియా కు పదివేల రూపాయలు చెక్కు అందజేత.

**ఎస్ఐ నారబోయిన సంధ్య.**

ఏన్కూరు, ఫిబ్రవరి 20, ప్రభాత వార్త :




భద్రాద్రి..కొత్తగూడెం జిల్లా హనుమాన్ బస్తీకి చెందిన అమీనాభి అనారోగ్యం తో మృతి చెందింది. ఆమె వయస్సు 80 సంవత్సరాలు. ఎవరూ లేని అనాధ ఆమె..ఆమెను అన్వరి భాను సఫియా హక్కున చేర్చుకొని ప్రతిరోజు బాగో గులు చూసుకున్నారు. హఠాత్తుగా ఆమెకు రెండు కాళ్ళకి గ్యాంగ్రిన్ అనే ఇ న్ఫెక్షన్ సోకడంతో మందులు వాడుతూ మృతి చెందారు. ఈ విషయం తెలు సుకున్న ఏన్కూరు గాయత్రి హాస్పిటల్..గాయత్రి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహ కులు కొలిశెట్టి నరేష్ మానవతా దృక్పథంతో అన్వర్ భాను సఫియాకు ఏ న్కూరు ఎస్ఐ నారబోయిన సంధ్య చేతుల మీదుగా పదివేల రూపాయల చెక్కును అందజేశారు. కొలిశెట్టి నరేష్ దాతృత్వానికి ఏన్కూరు ఎస్ఐ సంధ్య స్పందించి ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేయాలని నరేష్ ను అభినందించా రు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కారేపల్లి ఫిబ్రవరి 20; ప్రభాతవార్త



సింగరేణి మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ లింగంపల్లి గ్రామానికి చెందిన మెట్టెల రవి అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతి చెందిన కుటుంబానికి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూరపరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి. ఆధ్వర్యంలో కుటుంబానికి శుక్రవారం ఉదయం 11 వేల రూపాయలు నగదు అందజేశారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా రవి పని చేస్తూ అకాల మృతి చెందటం బాధాకరంగా ఉందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రవి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథపల్లి గ్రామ సర్పంచ్ ఇస్లావత్ రాజు, గన్యా నాయక్, బావూ సింగ్ ,మాజీ ఎంపీటీసీ సభ్యులు అజ్మీర నారాయణ కాంచనీ వెంకన్న, మల్లికార్జున్, ఎస్ కే సొందు , గోవర్ధన్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# మాతృభాష వికాసంతోనే మానవ మనుగడ సాధ్యం...

**- వేమన శతకానికి విశ్వవ్యాప్త ప్రాచుర్యం.... ఎమ్మెల్యే**

**- టాలెంట్ స్కూల్ విద్యార్థుల తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్...**

**సత్తుపల్లి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :**

మనిషి ఇతర భాషలు ఎన్ని నేర్చుకున్నప్పటికీ తన మాతృభాష లోనే మాట్లాడుతు తన మనుగడ కొనసాగిస్తున్నాడని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం సత్తుపల్లిలో టాలెంట్ స్కూల్ విద్యార్థులతో నిర్వహించిన తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా వేమన శతకంతో నిర్వహిస్తున్న కార్యక్రమాలు విశ్వవ్యాప్త ప్రాచుర్యం పొందాయని అన్నారు. విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంలోచదువుతున్నప్పటికీ మాతృభాష వికాసానికి టాలెంట్ స్కూల్ యాజమాన్యం చేస్తున్న కృషి ఎంతో విలువైన దని అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఆశా స్వచ్ఛంద సంస్థ, గార్లపాటిబొల్లేపల్లి ట్రస్ట్, జేవీఆర్ డిగ్రీ కళాశాలలు సంయుక్తంగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ కార్యక్రమాన్ని నిర్వహించాయి. టాలెంట్ స్కూల్ విద్యార్థులు 250మంది వేమన శతకం లోని 100 పద్యాలు కంఠస్థం చేసి సామూహిక పద్య గళార్చన చేసి పాఠశాల స్థాయిలో తొలి రికార్డు సాధించారు. అనంతరం టాలెంట్ స్కూలులో రెండవ తరగతి చదువుతున్న మాన్విత, జాన్విక, స్నేహసాయి, శ్రీరిశ్వంత్, ఆస్పియా ఐదుగురు విద్యార్థులు వేమన శతకం పై అష్టావధానం చేసి రెండవ తెలుగు బుక్ ఆఫ్ రికార్డు సాధించారు. పృచ్ఛకులుగా జేవియర్ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ పూర్ణచంద్రరావు, ఏ.యస్.ప్రకాశరావు, డి.కృష్ణయ్య, మల్లికార్జున రావు, మండల విద్యాధికారి ఎన్.రాజేశ్వరరావు, సరోజిని, రమాదేవి, శ్రీనివాసరెడ్డి వ్యవహరించగా సమన్వయ కర్తలుగా గార్లపాటిబొల్లేపల్లి ట్రస్ట్ నిర్వాహకులుగా



రామకృష్ణ, మధుసూదనరాజు వ్యవహరించారు. రెండు రికార్డులు కార్యక్రమాల ప్రదర్శన అనంతరం పులి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డులను ఆ సంస్థ డైరెక్టర్ డాక్టర్ బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే రాగమయి చేతుల మీదుగా పాఠశాల యాజమాన్యానికి, విద్యార్థులకు అంద చేసారు. ప్రత్యేక ప్రశంసాపత్రాలను 3వేల వేమన శతక పుస్తకాలను ప్రచురించి విద్యార్థులకు ఉచితంగా అందచేసిన ఆశా సంస్థ తరపున ఎమ్మెల్యే రాగమయికి, గార్లపాటిబొల్లేపల్లి ట్రస్ట్ బాధ్యులు రామకృష్ణ, మధుసూదనరాజు లకు అందచేసారు. స్కూలు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆలరించాయి. కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రెహానాబేగం కమల్ పాషా, వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత వేణు, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనందబాబు, ఏడవ వార్డు కౌన్సిలర్ నసీమా బేగం, సత్తుపల్లి మండల విద్యాధికారి రాజేశ్వరరావు, రామిశెట్టి శ్రీనివాసరావు, పసుపులేటి నాగేశ్వరరావు, టాలెంట్ స్కూల్ యాజమాన్యం పులి శ్రీనివాసరావు, అరుణ లతో పాటు ఉపాధ్యాయులు శంకర్, విజయలక్ష్మి ౖ, విద్యార్థులు, తల్లిదండ్రులుపాల్గొన్నారు.

# మంత్రుల సహకారంతో మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందు ఉంచుతా

**- అభినందన సభలో కల్లూరు మున్సిపాల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్**



**కల్లూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో పుల్లయ్య బంజర్ 11 వ వార్డ్ కౌన్సిలర్ కిష్టంశెట్టి లక్ష్మీ ౖ కొండలరావు ఆధ్వర్యంలో భారీ అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది . అనంతరం శాలువాతో సత్కరించి మిఠాయిల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సభలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు మాట్లాడుతూ కల్లూరు పంచాయతీ నుండి నేటి వరకు అభివృద్ధి చేసింది తుమ్మల, తరువాత పొంగులేటి, ఇప్పుడు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి, దయానంద్ విజయకుమార్ అని అభినందించారు. మున్సిపల్ చైర్మన్ దారావత్ మోహన్ నాయక్ మాట్లాడుతూ మున్సిపాలిలో ఉన్న 20 వార్డులకు ఒక్కొక్క వార్డుకు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, దయా లాంటి వారి సహకారంతో, మంత్రి సహకారంతో మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందు ఉంచుతానని, నాకు మీరంతా సహకరించాలని, గ్రామంలో సమస్యలను అడిగి తెలుసుకుని త్వరలోనే పనులు మొదలు పెడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, కాంగ్రెస్ యూనియన్ నాయకులు అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఏఎంసి చైర్మన్ భాగం నీరజా చౌదరి, 10 వ వార్డ్ కౌన్సిలర్ పెద్ద బోయిన లక్ష్మీ ౖనరసింహారావు, యాస శ్రీకాంత్, గ్రామ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహ ప్రారంభోత్సవాల్లో ఎమ్మెల్యే రాగమయి, ఏయంసీ చైర్మన్ బాగం

**కల్లూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**

మండల పరిధి లింగాల గ్రామానికి చెందిన మునిగంటి లీలావతి, శ్రీను, ఇందిరమ్మ నూతన గృహ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్, కల్లూరు ఏ యం సీ మహిళా చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి హాజరై ఇందిరమ్మ గృహం నూతనంగా నిర్మించిన గృహాన్ని ప్రారంభోత్సవం చేశారు. అనంతరం లీలావతి శ్రీను వారు నిర్మించుకున్న నూతన గృహంలో అల్పాహారాన్ని ఆరగించారు. అందులో భాగంగా పెద్దకొరుకొండి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదిరాజు అన్నమరాజు తండ్రి మాదిరాజు జగన్నాథరాజు మృతి చెందిన విషయం తెలుసుకున్న వారు పెద్దకొరుకొండి అన్నమరాజు వారి నివాస గృహానికి వెళ్లి జగన్నాథరాజు పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జగన్నాథరావు మృతి బాధాకరమని ఆయన గ్రామానికి ఎన్నో విశిష్ట సేవలు అందించారని వారు తెలిపారు. అనంతరం రాజు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసి వారికి మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏ యం సీ మహిళా చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి పుర చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి , ఖమ్మం జిల్లా



ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఆళ్లకుంట నరసింహారావు, లక్కినేని కృష్ణ, జిల్లెళ్ళ కృష్ణారెడ్డి, పెద్దబోయిన శ్రీను, శివకుమార్ నాయక్ , పుర కౌన్సిలర్లు మాధవ్, జిల్లెళ్ళ స్వాతి, భాస్కర్ రెడ్డి, ఉబ్బన రాంబాబు, కిష్టంశెట్టి ఏడుకొండలు, ఉస్మాన్ ,ఉబ్బన ప్రభాకర్ రావు, యాస నాగమణి, శ్రీకాంత్, ఖమ్మంపాటి రాధా వీరస్వామి, లింగాల గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవరపల్లి మంగపతి ఏపూరి సాంబశివరావు తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్ మద్దినేని లోకేష్ పోట్రు అర్జునరావు, పిచ్చిరెడ్డి, మద్దినేని గోపాలరావు, మునిగంటి బాబు, బీరవల్లి దిద్యాలు, మేకల దేవదాసు, కాంతారావు, శ్యాం, వేము నరసింహారావు, బాడిస కృష్ణయ్య, సోమయ్య, సురేష్ ,పెంటయ్య, మానుకొండ చంద్రం, మునిగంటి నరసింహారావు, కాటేపల్లి కిరణ్, నోటి కృష్ణారెడ్డి, ఉబ్బన కరుణాకర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

# తలసేమియా రహిత జిల్లా నిర్మిద్దాం

- సంకల్ప స్వచ్ఛంద సంస్థ

**ఖమ్మం టౌన్, ఫిబ్రవరి 20(ప్రభాతవార్త):** తలసేమియా రహిత సమాజం నిర్మాణం కోసం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రేపు (శనివారం) ఉదయం 9.30 గంటలకు ఖమ్మం నగరంలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నాం. పెవిలియన్ మైదానం నుంచి ప్రభుత్వ ఆసుపత్రి వరకు ఈ ర్యాలీ సాగుతుంది. తలసేమియా రహిత భవిష్యత్తు కోసం నిర్వహించే ఈ ర్యాలీలో మీరు అందరూ పాల్గొని తలసేమియా రహిత జిల్లాగా నిర్మించిండానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

# ప్రజలకు నీటి సౌకర్యం కల్పించిన సర్పంచ్ ఉప సర్పంచ్...

**సత్తుపల్లి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని పాకల గూడెం గ్రామపంచాయతీలోని పెదపాకలగూడెం గ్రామంలోని మంచినీటి మోటర్ పూర్తిగా చెడిపోవడంతో ప్రజలు త్రాగినీటి కోసం ఇబ్బంది పడుతున్న దృష్ట్యా ఈ విషయం తెలుసుకున్న పంచాయతీ పాలకవర్గం కొత్త మోటర్ ను ఏర్పాటు చేయడం జరిగింది. మోటరు పూర్తిగా పాతదవడంతో త్రాగునీటి కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా దాని స్థానంలో కొత్త మోటర్ ను సర్పంచి ధారావత్ సునీత కృష్ణ ఉపసర్పంచ్ చిన్నంశెట్టి మాధవరావు , గ్రామ కార్యదర్శి శృతి లఆధ్వర్యంలో శుక్రవారం మోటర్ ను ఏర్పాటు చేయడం జరిగింది. కొత్త మోటర్ ను సకాలంలో ఏర్పాటు చేయటంతో గ్రామ ప్రజలకు పుష్కలంగా తాగునీరు సరఫరా అవుతుంది.

# కూళీల చెల్లింపుల్లో జాప్యం కావొద్దు

**- డిఆర్ డిఓ జిల్లా అధికారి శ్రీరామ్**

**పెనుబల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లో ఇంటి బిల్లు లతో కూలీల చెల్లింపులు విషయం లో జాప్యం చేయొద్దని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కొండపల్లి శ్రీ రామ్ సూచించారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయం ఆర్ డబ్లు ఎస్, ఉపాధి హామీ పథకం, ఐకేపీ సిబ్బంది అధికారులు, పంచాయతీ కార్యదర్శి లతో ఆయన సమీక్ష నిర్వహించారు. మండలం లోని 33 పంచాయతీ లలో నర్సరీ లు ఏర్పాటు చేయాలనీ ప్రతి నర్సరిలో మూడు వేల మొక్కలు నర్సరీల్లో పెంచాలని అన్నారు. ఉపాధి హామీ పథకం లో కూలీలకు చెల్లెంపులు మర్చి నెల చివరి నాటికీ చెల్లింపులు జరపాలని అన్నారు. వేసవి కాలం మొదలు అయ్యిందని త్రాగునీటి విషయం లో నిరక్ష ్ౖయల్లి వహించవద్దని అన్నారు. ఈ సమీక్ష లో ఏపిడి చలపతి రావు. ఎంపీడీఓ అన్నపూర్ణ, ఉపాధి హామీ ఏపిఓ మధుసూదన్ పాల్గొన్నారు.

# ఎఐఎస్ యఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఈనపల్లి పవన్ సాయి

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20:**



నిజామాబాద్ వేదికగా జరుగుతున్న అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర 4 వ మహాసభల సభలోఅఖిల భారత విద్యార్థి సమాఖ్య రాష్ట్ర సమితి సభ్యులుగా అశ్వాపురం మండలానికి చెందిన ఈనపల్లి పవన్ సాయి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరి నియామకం పట్ల వామపక్షవాదులు, అభ్యుదయవాదులు అభినందనలు సోషల్ మీడియా వేదికగా తెలియజేశారు.

# మంత్రి పొంగులేటి చొరవ.. కిడ్నీ బాధితుడికి రూ. 9 లక్షల ఎల్వోసీ

## పొన్నెకల్ గ్రామ శాఖ నాయకుల విన్నపంపై స్పందించిన మంత్రి ,

ఖమ్మం రూరల్ ప్రభాత వార్త

నియోజకవర్గ ప్రజల కష్టాలను తన కష్టంగా భావించే తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. అత్యవసర వైద్య చికిత్స కోసం ఎదురుచూస్తున్న ఒక నిరుపేదకు ప్రభుత్వ ఎల్వోసీ మంజూరు చేయించి కొండంత భరోసా ఇచ్చారు. వివరాల్లోకి వెళ్తే.. ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ గ్రామానికి చెందిన కత్రం సిద్దు అనే వ్యక్తి రెండు కిడ్నీలు దెబ్బతిని తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స కోసం సుమారు రూ. 9 లక్షలు ఖర్చవుతుందని వైద్యులు చెప్పడంతో ఆ నిరుపేద కుటుంబం ఆవేదనలో మునిగిపోయింది. ఈ క్రమంలో పొన్నెకల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు



బాధితుడి పరిస్థితిని గమనించి అండగా నిలిచారు. పొంగులేటి దృష్టికి తీసుకెళ్లిన దయాకర్ రెడ్డి... గ్రామ నాయకులు బాధితుడిని తీసుకుని ఖమ్మంలోని మంత్రి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ని కలిశారు. దయాకర్ రెడ్డి బాధితుడి ఆరోగ్య పరిస్థితిని, ఆర్థిక ఇబ్బందులను వెంటనే మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి, ప్రభుత్వపరంగా ఎల్వోసీ మంజూరు చేయాలని అ ధి కా ం ల ల న ం ఆదేశించారు. త్వరితగతిన 9 లక్షల ఎల్వోసీ మంజూరు మంత్రి పొంగులేటి ప్రత్యేక చొరవతో, యుద్ధ ప్రాతిపదికన ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 9 లక్షల ఎల్వోసీ మంజూరైంది. కష్టకాలంలో ప్రభుత్వం నుంచి ఇంత పెద్ద మొత్తంలో సాయం అందేలా చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి బాధితుడు సిద్దు, అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ ప్రక్రియను పర్యవేక్షించిన తుంబూరు దయాకర్ రెడ్డికి, వెన్నంటి నిలిచిన పొన్నెకల్ గ్రామ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా సైన్స్ సాంకేతిక విద్యను అభ్యసించాలి

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయ ణ

వైరా రూరల్ ఫిబ్రవరి 20 ప్రభాత వార్త

వైరా మండలం గరికపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గీతం యూనివర్సిటీ సౌజన్యంతో క్రిస్టోగ్రఫీ ఇన్ ఇండియా సహకారంతో సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు ఎగ్జిబిషన్ ను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ సర్పంచ్ లక్కిరెడ్డి నాగలక్ష్మి గీతం యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ గుండ్ల రాంబాబు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ఎగ్జిబిషన్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు సాంకేతిక విద్యను ముందుకు తీసుకుపోవాలని కోరారు విద్యార్థులకు సైన్స్ టెక్నాలజీ ఎంతో అవసరమని అన్నారు ప్రస్తుత పరిస్థితుల్లో





సెల్ ఫోన్ టెక్నాలజీ రోబోటిక్ టెక్నాలజీ ఎంతో అవసరం అని అన్నారు ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదివి దేశ అభివృద్ధికి పాటుపడాలని కోరారు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు గీతం యూనివర్సిటీ ద్వారా ఆర్థిక చేయూతను అందిస్తున్నామని తెలిపారు గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల కోసం గీతం యూనివర్సిటీ వారు సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు గరికపాడు పాఠశాలకు 60 వేల రూపాయల విలువైన సైన్స్ పరికరాలు గీతమ్స్ యూనివర్సిటీ వారు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్కిరెడ్డి నాగలక్ష్మి గీతం యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ గుండ్ల రాంబాబు ఎంఈఓ వెంకటేశ్వర్లు ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ ఉప సర్పంచ్ మాతంగి మోనిక లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గీతం యూనివర్సిటీ ప్రొఫెసర్లు డాక్టర్ శరత్ డాక్టర్ వెంకట్ డాక్టర్ సుధాకర్ ఏ ఎం ఓ ప్రభాకర్ రెడ్డి సీఎంఓ సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగా జనార్ధన్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ బాలకృష్ణ స్థానికులు ఐలూరు సత్యనారాయణ రెడ్డి మెరుగు రత్నం రాజు యాకోబ్ స్కూల్ చైర్మన్ తిరుపతమ్మ పాల్గొన్నారు

# సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ బోధనలు స్ఫూర్తిదాయకం.

.ఏన్కూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార

:బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ బోధనలు స్ఫూర్తిదాయకమని శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. హిమాంనగర్ గ్రామంలోని శ్రీ పంచము ఖ ఆంజనేయస్వామి దేవాలయం ప్రాంగణం పక్కన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ సేవా సంఘం ఆధ్వర్యంలో సంత్ శ్రీ





సేవాలాల్ 287వ జయంతి వే డుకలు నిర్వహించారు. సంత్ శ్రీ సేవాలాల్ చిత్రపటానికి మాలోతు రాందాస్ నాయక్ పూల మాలలు వేసి నివాళులర్పించి..మహా భోగ్ భండారో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.మాలోతు రాందాస్ నా యక్..గిరిజన పూజారులు కలిసి హోమంలో నెయ్యి.. కడావ్ ప్రసాదం వేసి నైవేద్యం సమర్పించారు.మండలంలోని సమస్త ప్రజలు.. ఆయురారోగ్యాలు.. ధనధాన్యాలతో వర్ధిల్లె విధంగా ఆశీర్వదించాలని మొక్కుకున్నారు. . రాందాస్ నాయక్ మాట్లాడుతూ.. బంజారా వంశంలో ధైర్యం..సాహసం కలిగించి..ఆధ్యాత్మిక కి రణాలు ప్రసరింప చేయడానికి జన్మించిన మహానీయుడు సంత్ సేవాలాల్ 1 739 లో అనంతపురం జిల్లా గుత్తి మండలంలోని రాంజీ నాయక్ తండాలోభీ మా నాయక్‌ధర్మణి బాయి దంపతులకు జన్మించారని గి రిజనుల జాతుల అభివృద్ధి..సంక్షేమం కోసం జీవితాన్ని అంకితం చేసిన మ హానీయుడు సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ అని అన్నారు. సేవాలాల్ బా ల్యంలోనే వేదాలు..శాస్త్రాలు పట్టించడం తోపాటు అనేక భాషల్లో నిపుణుడ య్యారని అన్నారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ కేవలం గిరిజనుల ఆరాధ్య దైవం మాత్రమే కాదని. .అందరికీ ఆరాధ్యుడేనని ˇ అన్నారు.గిరిజనులకు దశ..దిశను చూపి..హైందవ ధర్మం గొప్పదనం..విశిష్టతలను తెలియజేయడానికే సేవాలా ల్ మహారాజ్ జన్మించారని తెలిపారు. ఆ



మహానీయుడు చూపిన శాంతి మార్గాన్ని..ఆయన బోధిం చిన జీవన విలువలను మనసారా స్మరించుకుందామని పిలుపు ని చ్చారు. శ్రీ సేవాలాల్ ఆశయాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలవాలని..ఆయన చూపిన బాటలో నైతకవిలువలను పెంపొందించుకోవాలని కోరారు. ఏన్కూరులో వి ద్యార్థుల సౌకర్యార్థం కోసం ఐటిఐ కళాశాలను మంజూరు చేయడం జరిగింద ని.. త్వరలో స్థల సేకరణ జరిపి..ఐటిఐ కళాశాలను ఏర్పాటుకు శ్రీకారం చుట్ట డం జరుగుతుందన్నారు. ఏ నుకూరు లో గోదాము నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ˇ అన్నారు.గోదావరి జలాలను వైరా రిజర్వాయర్ కు తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే నని ,ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎంతవరకైనా సరే పోరాడి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసే ఘనత తనదేనన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ జో తి,ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్ విజయలక్ష్మి,ఏఎంసీ చైర్మన్ గుగ్గులోతు లచ్చిరాం నాయక్,తహ సిల్దార్ శేషగిరిరావు,సేవాలాల్ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ నాయక్,సేవాలాల్ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూక్య బాబూలాల్ నాయక్, కాంగ్రెస్ మం డల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, మేడ ధర్మారావు,సూరం పల్లి రామారావు,సక్రు నాయక్, వీరునాయక్, మాలోతు నరసింహారావు,బా నోతు రామారావు,గుగులోతు శోభన్ నాయక్,భామసింˇనాయక్, బాలాజీ నా యక్,చందులాల్ నాయక్,అమృతరాజు,లాలు నాయక్,శివ నాయక్,నూత న సర్పంచులు,ఉప సర్పంచులు,మాజీ సర్పంచులు,ప్రజా ప్రతినిధులు,గిరి జన సంఘం నాయకులు,సేవాలాల్ సమితి నాయ కులు,వివిధ శాఖల అధి కారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ గ్రామాల గి రిజనులు,తదితరులు పాల్గొన్నారు.




# పాత పద్ధతిలోనే యూరియా పంపిణీ చేయాలి

## వ్యవసాయ డైరెక్టర్ కు వినతి



నేలకొండపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

రైతులకు అవసరమైన యూరియాను పాత పద్ధతిలోనే పంపిణీ చేయాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు, జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు, బి.రాజేందర్ నాయక్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్ నందు రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి ని వారు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోపగాని శంకరరావు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన యూరియా పంపిణీ యాప్ వలన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. యాప్ ను తొలిగించి పాత పద్ధతిలో ఆధార్ కార్డు, పహాని ద్వారా యూరియా ను రైతులకు అందించాలని ఆయన చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాప్ విధానంను ఎత్తివేయకపోతే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. తమ విన్నపం పై సంచాలకులు సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.

# పేద ముస్లింలకు బియ్యం పంపిణీ



నేలకొండపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

రంజాన్ మాసం పండుగను పురస్కరించుకొని శుక్రవారం నేలకొండపల్లి నందు పేద ముస్లింలకు రాజ్యాంగ పరిరక్షణ వేదిక మండల అధ్యక్షుడు షేక్ సుభాన్ మియా, జమా మజీద్ అధ్యక్షుడు ఎండి మహబూబ్ అలీ బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఇంటి నిర్మాణాల పేరుతో అనుమతులు....

- నిర్మించేది విలాసవంతమైన రిసార్ట్స్....
- ఇంటి యజమాని, సెక్రటరీపై ఫిర్యాదు...
- కలెక్టర్‌కి ఫిర్యాదు చేసిన పంచాయతీ పాలకవర్గం...







**సత్తుపల్లి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:**
ఇంటి నిర్మాణాల పేరుతో గ్రామపంచాయతీ నుండి అనుమతులు తీసుకొని అట్టి ప్రదేశంలో విలాసవంతమైన వ్యాపారాత్మకమైన నటువంటి రిసార్ట్స్ భవనాలు నిర్మాణాలు చేపట్టటంపై గ్రామపంచాయతీ పాలకవర్గం అట్టి నిర్మాణాలనుచేస్తున్న ఇంటి యజమానిపై అనుమతులు ఇచ్చిన గ్రామ కార్యదర్శి పై ఖమ్మం జిల్లా కలెక్టర్కు గ్రామపంచాయతీ పాలకవర్గం శుక్రవారం ఫిర్యాదు చేసిన వివరాలను పత్రికలకు వివరించారు. సత్తుపల్లి మండలం బే తూపల్లి రెవిన్యూ పరిధిలోని వ్యవసాయ భూమిసర్వే నంబర్ 130లో గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని గట్టు బజారులో మాజీ సర్పంచ్ మందపాటి శ్రీనివాస్ రెడ్డి భార్య సుజాత పేరుతో వ్యవసాయ భూమి కలదు. అట్టి భూమిలో ఇంటి నిర్మాణాల కోసం మందపాటి సుజాత, కుమారుడు మందపాటి రేవంత్ కుమార్ రెడ్డి లా పేరుతో అనుమతులు పొందిఅట్టిప్రదేశాల్లోవిలాసవంతమైన రిసార్ట్స్ (కమర్షియల్) భవనాలు నిర్మాణాలు చేపట్టటం తీరుపై గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని లిఖితపూర్వకంగా ఖమ్మం అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారికి వినతి పత్రాలు అందించడం జరిగింది. ఇట్టి నిర్మాణాలు పూర్తిగా కాకుండా నే ఇంటి నెంబర్లు కేటాయిస్తూ అసెస్మెంట్ కేటాయిస్తూ గ్రామ కార్యదర్శి అనుమతులు ఇవ్వటాన్ని గ్రామ పంచాయతీ పాలకవర్గం తప్పు పట్టింది. వ్యవసాయ భూమి నుండి ఇంటి నిర్మాణాలకు నాలా కన్వర్షన్ పొందిన అనంతరం అట్టి భూముల లో సహజంగా ఇల్లు నిర్మాణాలుచేపడుతారు కానీ ఇక్కడ అందుకు విరుద్ధంగా అనుమతులు ఒకదానికి పొంది నిర్మాణాల ను మరొకరకంగా చేపట్టటం వీటికి అనుమతులను పంచాయతీ స్పెషలాఫీసర్ల పాలనలో విధులు నిర్వహించిన నాటి గ్రామ కార్యదర్శి సురేష్ రెడ్డి అనుమతులు ఇవ్వటాన్ని జిల్లా ఉన్నతాధికారులకు భవన నిర్మాణాలతీరును గ్రామపంచాయతీ సర్పంచి, ఉపసర్పంచి, కాకర్ల రేవతి, బెజవాడ రాధా, వార్డ్ సభ్యులు విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. నిర్మాణాలు రాకుండానే పూర్తి అయినట్టు1, ఇంటి నెంబర్ 1110/2 అసెస్మెంట్ నెంబర్1905, 2 ఇంటి నెంబర్ 1110/3, అసెస్మెంట్ నెంబర్1906, 3, ఇంటి నెంబర్ 1110/4 అసెస్మెంట్ నెంబర్ 1907, 4, ఇంటి నెంబర్ 1110/5, అసెస్మెంట్ నెంబర్ 1917, నెంబర్లు కేటాయించినట్లు వారు పూర్తి వివరాలతో సర్పంచ్, ఉప సర్పంచ్ లతో పాటు, వార్డ్ నెంబర్ కావేటి అప్పారావు, కోలగట్ల చెన్నారావు తదితరులు ఫిర్యాదు చేయడం జరిగింది.



- ఎంపీడీవో వివరణ....

నిర్మాణాలు ఒకదాని పేరుతో తీసుకొని, వేరే విలాసవంతమైన భవనాలు నిర్మాణాలు చేపట్టటంఅట్టి నిర్మాణాలు పూర్తికాకుండానే అనుమతులు ఇవ్వటం పట్ల ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరావును ప్రభాతవార్త శుక్రవారం వివరణ అడగ్గా విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం...

- సదరం క్యాంపును పరిశీలించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్

**కొత్తగూడెం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:**



కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న దివ్యాంగుల వైకల్యం నిర్ధారణ సదరం క్యాంపును శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన పరిశీలించారు. ఈ సందర్భంగా క్యాంపులో నిర్వహిస్తున్న దివ్యాంగుల వైద్య పరీక్షలు, ఆన్‌లైన్ దరఖాస్తుల నమోదు విధానాన్ని ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు, సేవల లభ్యత, వైకల్యం నిర్ధారణకు వినియోగిస్తున్న పరికరాల పనితీరును సమీక్షి ంచారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని, ప్రతి దివ్యాంగుడికి అవసరమైన గుర్తింపు, సర్టిఫికేషన్ అందేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న యూనిక్ డిసెబిలిటీ ఐడెంటిటీ కార్డులు తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందుతాయని తెలిపారు . ఈ కార్డుల ద్వారా దివ్యాంగులు ఆరోగ్య, విద్య, ఉపాధి, రవాణా తదితర రంగాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సులభంగా పొందగలరని తెలిపారు. ప్రతి దివ్యాంగుడు సమాజంలో సమాన హక్కులు, అవకాశాలు పొందేలా ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా యూడీఐడీ కార్డుల కోసం దరఖాస్తు చేసిన దివ్యాంగులకు ఆసుపత్రిలో వైకల్యం నిర్ధారణ కోసం సదరం స్లాట్ బుకింగ్ చేయాలని, ముందస్తుగా దరఖాస్తుదారులకు సమాచారం అందించి సమయానికి పరీక్షలు జరిగేలా చూడాలని సూచించారు. వైద్య పరీక్షల సమయంలో అవసరమైన వైద్య నిపుణులు, పరీక్షా పరికరాలు మరియు సాంకేతిక సిబ్బంది పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సదరం క్యాంపు ప్రాంతంలో దివ్యాంగులు ఇబ్బంది పడకుండా రిసెప్షన్ సెంటర్, కుర్చీలు, నీడ, తాగునీరు, మరుగుదొడ్లు, ర్యాంపులు, వీల్‌చెయిర్లు వంటి ప్రాథమిక వసతులు కల్పించాలని సూచించారు. దివ్యాంగులకు అనుకూలమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావించాలని అన్నారు. పరీక్షల అనంతరం ప్రతి దివ్యాంగుడి వైకల్యం శాతం, వ్యక్తిగత వివరాలు, వైద్య నిపుణుల సర్టిఫికేషన్ వివరాలను సమగ్రంగా యూడీఐడీ పోర్టల్‌లో నమోదు చేసి, ఎటువంటి లోపాలు లేకుండా డేటా ఎంట్రీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దివ్యాంగుల సమాచారం డిజిటల్ రూపంలో భద్రపరచడం వల్ల భవిష్యత్తులో వివిధ పథకాల అమలుకు ఇది బలమైన ఆధారంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ పరిశీలనలో వైద్య నిపుణులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజుని కలిసిన బిఆర్ఎస్ నాయకులు

**ఖమ్మం అర్బన్,ఫిబ్రవరి20(ప్రభాతవార్త):**
ఖమ్మం టౌన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యకుడు పగడాల నాగరాజు ని బిఆర్ఎస్ నాయకులు కలిసి మనోధైర్యం తెలిపారు. గత నెల మాజీ ముఖ్యమంత్రి బి ఆర్ ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు ఈడి అధికారులు నోటీసులు అందించగా ఆ విషయం లో నగర అధ్యక్షుడు ఆధ్వర్యంలో నిరసనలు తెలుపగా వారిని పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపగా శుక్రవారం విడుదల చేశారు.దొంగల తిరుపతి రావు,మాజీ సుడా డైరెక్టర్, దేవిసన్, బి సి సెల్ నాయకుడు తోడేటి లింగరాజు, పడిమల. వెంకట నర్సయ్య, మాజీ ఎంపీటీసీ విరేందర్ ఎథర నాయకులు కలిసి అండగా ఉంటామని తెలిపారు.



# కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలి...

- జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శించిన ఐటీడీఏ పీఓ రాహుల్

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:**
జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ పరిసరాలు, పుస్తకాలు, అందుబాటులో ఉన్న వనరులు, పని వేళలు, సిబ్బంది పనితీరును పూర్తిగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఇంత మంచి గ్రంథాలయం మనకు అందుబాటులో ఉండటం అదృష్టకరమని, విద్యార్థుల భవిష్యత్తుకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కష్టపడి చదివే వారికి ఇది ఒక ఆదర్శ నిలయమని, ఇప్పటికే ఈ గ్రంథాలయం ద్వారా ప్రేరణ పొంది పలువురు ఉద్యోగాలు సాధించినట్లు ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా తెలుస్తోందన్నారు. నోటిఫికేషన్లకు సిద్ధం రాబోయే ఉద్యోగ నోటిఫికేషన్లను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు కష్టపడి చదివి తమకంటూ ఒక ఉద్యోగాన్ని సంపాదించుకోవాలని సూచించారు. నిరుపేద కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులకు ఈ గ్రంథాలయం మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు. నోటిఫికేషన్లు వచ్చిన వెంటనే తన వంతు బాధ్యతగా అవసరమైన పుస్తకాలను అందజేస్తానని, కోచింగ్ సెంటర్‌లో ఉచిత శిక్షణ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. నిజంగా కష్టపడే విద్యార్థులకు తాను వెన్నంటి



ఉంటానని, అన్ని విధాల ప్రోత్సహిస్తానని పేర్కొన్నారు. గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, సిబ్బంది విద్యార్థులకు ప్రోత్సాహకరంగా అన్ని విధాలుగా తోడుగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, ఆఫీస్ ఇంచార్జ్ ఎం నవీన్ కుమార్, గ్రంథ పాలకురాలు జీ.మణి మృదుల, మధు బాబు, పాఠకులు పోటీ పరీక్షలకు సిద్ధపడుతున్న విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.